# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

13.01.2026 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 189 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## యూరియా వాడకం తగ్గించండి

ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది

రైతులకు మంత్రి తుమ్మల సూచన

డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి



2 లో



## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం

- రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణలో సీఎం రేవంత్



**హైదరాబాద్, జనవరి 12:** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు.

మిగతా 2 లో

### చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి

అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సీఎం



## అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్

- పతంగులు ఎగురవేసిన ప్రధాని మోదీ, జర్మనీ ఛాన్సలర్

4



## సంక్రాంతిపై వివాదం

- సంక్రమణం 14నే అంటున్న కొందరు

4



## డ్రోన్‌లతో సరిహద్దుల్లో పాక్ కవ్వింపులు

4

## సర్కారు ఉద్యోగులకు సంక్రాంతి కానుక




డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులోకం

02



## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు షాక్

- ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి చెందిన 5 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఐటీ శాఖ

3

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2





## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

ఎరువుల ఇవ్వలేని వాడు.. ఏం ఉద్ధరిస్తాడు

గెలిచిన సర్పంచ్‌తో కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం

ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

3



## పక్కాగా కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా?
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

02

## పేదల భూములకు రక్షణ



- భూములు అమ్మి డబ్బులు జమచేసుకునే ఆలోచన లేదు
- కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన

3

## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

3



వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే

వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి



# యూరియా వాడకం తగ్గించండి

**రైతులకు మంత్రి తుమ్మల సూచన ■ డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి**

**ఖమ్మం, జనవరి 12:** పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినయోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

**డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, జనవరి 12:** సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

# నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్

**సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ**

**సుప్రీం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన**



**న్యూఢిల్లీ, జనవరి 12:** నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమలసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన



మొదటి పేజీ తరువాయి

ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉప్పు సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

**హైదరాబాద్, జనవరి 12:** దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు



పెళ్లి చేసుకుంటే రూ.2లక్షల సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధర్మాసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్



**న్యూఢిల్లీ, జనవరి 12:** పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

**ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి**

**అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సీఎం**

**హైదరాబాద్, జనవరి 12:** వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతో కాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనంపై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్



**హైదరాబాద్, జనవరి 12:** వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

- ఎరువుల ఇవ్వలేని వాడు.. ఏం ఉద్ధరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు



**మహబూబ్‌నగర్, జనవరి 12:** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్దరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింన్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్లుండె, ఇప్పుడు ఎట్లున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింన్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం

**కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి పొంగులేటి శంకుస్థాపన**




**హైదరాబాద్, జనవరి 12:** తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్టార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్‌లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. డబ్బే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. హౌసింగ్ కాలనీల్లో.. 40 ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు బై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్లా వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలను సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మారొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

**వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే**

**వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్, జనవరి 12:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్.. రాష్ట్ర విద్యా రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కలెక్టర్లతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు. పనులు పూర్తి చేయడానికి క్యాలెండర్ ఖరారు చేయాలని సూచించారు. ప్రతి వారం ప్రగతి సమీక్ష జరపాలని.. నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి 15 రోజులకు బిల్స్ పేమెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సమగ్ర విద్యా అవకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలనేది ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దేశంలోనే రోల్ మోడల్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలిచేలా ఈ స్కూల్స్ రూపకల్పన చేస్తున్నారు. ఆధునిక సౌకర్యాలు, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా-కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ స్కూల్స్ దోహదపడతాయని రేవంత్ ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 105కి పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబడుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. బ్జడెట్‌లో రూ.11,600 కోట్లు, మరిన్ని దశల్లో రూ.21,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా కుల, మత, ఆర్థిక వివక్షలు తొలగి, అందరూ ఒకే వేదికపై చదువుకునే అవకాశం లభిస్తుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా విద్యను సమానత్వ సాధనంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇవి కేవలం భవనాల నిర్మాణం కాదు.. సమాజంలో సామరస్యం, సమాన అవకాశాలు, భవిష్యత్ తరాల బలోపేతం కోసం చేపట్టిన విప్లవాత్మక అడుగని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.



# సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్**


**అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం**

**మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ**

**హైదరాబాద్, జనవరి 12:** రేవంత్‌రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు. బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు షాక్

**5 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఐటీ శాఖ**




**జనగామ, జనవరి 12:** జనగామ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి చెందిన రూ.5కోట్ల విలువైన ఆస్తులను ఐటీ అధికారులు అటాచ్ చేశారు. బినామీ యాక్ట్ కింద సిద్ధిపేట, జనగామలో ఆయనకు చెందిన పలు విలువైన ఆస్తులను అటాచ్ చేస్తూ ఐటీ అధికారులు సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తన కుమార్తె తుల్జా భవానీ రెడ్డి పేరు మీద జనగామ, సిద్ధిపేటలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి.. ఆ దిశగా విచారణ చేపట్టారు. తన కుమార్తెను బినామీగా పెట్టి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఐటీ అధికారులకు పలు ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ క్రమంలో ఈ భూముల కొనుగోలుపై యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జా భవానీరెడ్డిని విచారించారు. ఈ భూములు కొనుగోలు చేసేందుకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందంటూ తుల్జా భవానీ రెడ్డిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందో తనకు తెలియదని ఐటీ అధికారులకు ఆమె వెల్లడించింది. తన తండ్రి సంతకం పెట్టమని చెబితేనే.. తాను ఈ భూములకు చెందిన సేల్ డీడ్‌పై సంతకం చేశానంటూ ఐటీ అధికారులకు తుల్జా భవానీ దేవి వివరించారు. ఆమె చెప్పిన స్టేట్‌మెంట్‌ను ఐటీ శాఖ ఉన్నతాధికారులు రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగా సిద్దిపేట, జనగామలో రూ.5కోట్లు విలువైన ఆస్తులను ఐటీ శాఖ అధికారులు ఫ్రీజ్ చేశారు.

# రోశయ్య సతీమణి కన్నుమూత

**హైదరాబాద్, జనవరి 12:** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది. శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు. రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ.. శివలక్ష్మి తెర వెనకే ఉంటూ కుటుంబాన్ని చక్కదిద్దేవారని బంధుమిత్రులు చెబుతున్నారు.

# పీజేఆర్‌కు సీఎం నివాళి



**హైదరాబాద్, జనవరి 12:** దివంగత కాంగ్రెస్ నేత, మాజీమంత్రి పీ జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్‌లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పీజేఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచన నేతగా కొనియాడారు. ఆయనప్రజల కోసం నిరంతరంగా పాటుపడ్డారని అన్నారు. పేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీజేపీ తనయ విజయా రెడ్డి,మంత్రి దామోర రాజనర్సింహ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొని పీజేఆర్‌కు నివాళి అర్పించారు.




## సంపాదకీయం

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి!

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెంట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూభాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉ ండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.



# అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్

## పతంగులు ఎగురవేసిన ప్రధాని మోదీ, జర్మనీ ఛాన్సలర్

**అహ్మదాబాద్, జనవరి 12:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రారంభించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదీ తీరంలో ప్రధాని సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ వేడుకలో ప్రధాని మోదీతో పాటు జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ కూడా పాల్గొన్నారు. ఇద్దరూ కలిసి పతంగులను ఎగురవేశారు. అనంతరం ఓపెన్ టాప్ జీప్‌లో కలియ తిరిగారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాలుపంచుకున్నారు. ఈ వేడుకలో హనుమాన్ పతంగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతేడాది ఈ ఫెస్టివల్‌కు 3.83 లక్షల మంది సందర్శకులు హాజరయ్యారు. ఈ ఏడాది సందర్శకులు సంఖ్య 5 లక్షల వరకు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.




# భారత్ మాకు నిజమైన భాగస్వామి

- నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే
- అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉ ద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.





# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు

## బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం



**కోల్‌కతా, జనవరి 12:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ ం ంో నా రి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉ ండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# మకర సంక్రాంతిపై వివాదం

## సంక్రమణం 14నే అంటున్న కొందరు



**తిరుమల, జనవరి 12:** పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది. మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. అదీకాక చాంద్రమానం ప్రకారం ఏడాదిలో దాదాపు అన్ని పండగలు జరుపుకుంటాం. కానీ సౌరమానం ఆధారంగా సంక్రాంతిని జరుపుకుంటాం. ఇంకా చెప్పాలంటే.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర ఘడియలనే మకర సంక్రాంతిగా అంతా పరిగణిస్తారు. ఈ ఏడాది 14వ తేదీన పవిత్ర స్నానాలు, దానధర్మాలు, సూర్య ఆరాధన చేయాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. కొన్ని సంప్రదాయ పంచాంగాలు సూర్యోదయం ఆధారంగా నియమాలను అనుసరిస్తాయి. సూర్యుడు సాయంత్రం చాలా ఆలస్యంగా లేదా సూర్యాస్తమయం తర్వాత మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. దాంతో పండగ మరుసటి రోజు జరుపుకుంటారు. కానీ ఈ ఏడాది జనవరి 14వ తేదీ మధ్యాహ్నమే ఈ మార్పు జరుగుతుంది. దాంతో ఈ పండగ బుధవారం అంటే.. జనవరి 14వ తేదీనే జరుపుకోవాలని అంటున్నారు. దీని ప్రకారం మకర సంక్రాంతి వేడుకలకు జనవరి 14వ తేదీగా నిర్ణయించారు. ఆరోజు మధ్యాహ్నం 3.13 గంటలకు సంక్రాంతి ముహూర్తం వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ రోజే పండగ జరుపుకోవాలని,. అంటే జనవరి 15వ తేదీ కాదన్నది సుస్పష్టం. అయితే ఇప్పటికే మకరసంక్రాంతి 15గా నిర్ణయించారు. ప్రభుత్వం కూడా అదేరోజు సెలవుగా పరిగణించింది. మకర సంక్రాంతి వేళ.. సూర్యుడు దక్షిణాయణం ముగించుకుని.. ఉత్తరాయణం దిశగా ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్య భగవానుడి ప్రయాణ మార్పు ఆశ, కాంతి, సానుకూల శక్తిని తెస్తుందని అంతా ప్రగాఢంగా విశ్వసిస్తారు.ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు సూర్యుడిని పూజిస్తారు. పేదవారికి వస్త్రాలు దానం చేస్తారు. తమిళనాడులో పొంగల్‌గా ఈ పండగను జరుపుకుంటారు. ఇది అనేక రోజుల పంట పండగా వారు భావిస్తారు.అసోంలో మాఘ్ బిహుగా జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్లో: పౌష్ పర్బన్ అని ఈ పండగను పిలుస్తారు. అయితే ఈ పండగ పేర్లు, ఆచారాలు భిన్నంగా ఉన్నప్పటికీ అన్ని వేడుకలు పంట శ్రేయస్సుతోపాటు కృతజ్ఞతతో ముడిపడి ఉంటాయి.

# డ్రోన్‌లతో సరిహద్దుల్లో పాక్ కవ్వింపులు

- తిప్పికొట్టిన సైన్యం

**శ్రీనగర్:** భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'తో కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న పాకిస్థాన్ మరోసారి కవ్వింపులకు దిగింది. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్వోసీ) వెంబడి రాజౌరీ జిల్లా నౌషెరా సెక్టార్‌లో ఆదివారం రాత్రి అనుమానాస్పదంగా ఐదు డ్రోన్లు సంచరిస్తున్నట్టు భారత సైన్యం గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తినష్టం కానీ, ప్రాణనష్టం కానీ జరగలేదు. భారత సైనిక వర్గాల సమచారం ప్రకారం, పాకిస్థాన్ ఆర్మీకి చెందిన కొన్ని డ్రోన్లు ముఖ్యంగా నౌషెరా-రాజౌరీ సెక్టార్‌లో సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే సైనిక విభాగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మీడియం, లైట్ మిషన్‌గన్‌లతో కాల్పులు జరిపాయి. పాక్ డ్రోన్ కదలికలతో ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భద్రత, నిఘాను మరింత కట్టుదిట్టం చేశామని, భారత బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని సెక్యూరిటీ అధికారులు చెప్పారు. గత ఏడాది మే 7న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పలు పాక్ డ్రోన్లను కూల్చేసింది. అప్పటి నుంచి డ్రోన్ల సంచారం తగ్గింది. అయితే తిరిగి డ్రోన్ల కదలికలు కనిపించడంతో ఉగ్రవాద గ్రూపులకు మద్దతుగా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు జారవిడిచేందుకు డ్రోన్లను ఉపయోగించినట్టుగా అనుమానిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**నేటి సాక్షి,మానకొండూరు:** మానకొండూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన యువతకు అందించిన సందేశాలు, దేశాభివృద్ధిలో యువత పాత్రపై ప్రసంగించారు. స్వామి వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మియాపురం లక్ష్మణాచారి, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్,నందగిరి బలరాం, మాదాసు రమేష్, పులిచెర్ల మహేందర్, మాదాసు కుమార్ పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొని స్వామి వివేకానందకు నివాళులర్పించారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవాలి



**నేటి సాక్షి-మేడిపల్లి:** మండలం పోరుమల్ల గ్రామంలో వ్యవసాయ సంబంధిత ప్రభుత్వ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ, రైతులతో కోరారు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంప్ ను సందర్శించిన వ్యవసాయ అధికారి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఖవశీ ద్వారా గాని మీసేవ ద్వారా గాని తమ ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ ఆధార్ లింక్ ఉన్న మొబైల్ తో వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమల్ల సర్పంచ్, గుయ్య అంజయ్య,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ఉప సర్పంచ్, ఏఈఓ రాద, ఇతర రైతులు యువకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్



**నేటిసాక్షి, కరీంనగర్:** కరీంనగర్‌లోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా శోభాయాత్రను ఫిబ్రవరి ఒకటవ తేదికి మార్చామని, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ కుటుంబసమేతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, సీపీ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ దిగ్విజయంగా పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో సుడా చెర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, కర్రరాజశేఖర్, మల్లికార్జున రాజేందర్, బానోతు శ్రావణ్ నాయక్, కర్ర సత్య ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్‌రెడ్డి, కోటగిరి భూమా గౌడ్, చాడగొండ బుచ్చిరెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆకుల ప్రకాష్, గంట శ్రీనివాస్, పడి శెట్టి భూమయ్య, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా,కుంభాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి బిల్లుల ప్రొసీడింగ్ల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి బిల్లు ప్రొసీడింగులు ఇవ్వడం జరిగినది రైసింగ్ తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐయుఎంఎల్ పార్టీ కార్యాలయ ప్రారంభం..

- ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్..




**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ కార్యాలయాన్ని ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐయుఎంఎల్ పార్టీ ప్రజాసేవ, సామాజిక న్యాయం, అన్ని వర్గాల ప్రజల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.యువత, మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురు కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఐయుఎంఎల్ పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యంగా మహిళలు సామాజిక న్యాయానికి పాటుపడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి & జిల్లా ఇంచార్జి మహమ్మద్ అలీమ్, హుసైని కాగజ్‌నగర్ టౌన్ అధ్యక్షుడు షేక్ సలీం, మంచిర్యాల జిల్లా మహమ్మద్ ఉస్మాన్ సోఫీ నాయకులు,టౌన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం






- ఓర్సు రామసుబ్బయ్య
- వడ్డె ఓబన్న అడుగుజాడల్లో నడవాలి సామాజిక వేత్త డా. నాగన్న

**నేటి సాక్షి, ఆత్మకూరు :** బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా రేనాటి వీరుడు, తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, సామాజిక వేత్త డా. డి. నాగన్న అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో వడ్డె ఓబన్న 219వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల తిమ్మయ్య, ఏపీ వడ్డెర యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు మౌలాలి, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు డా. డి. నాగన్నతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా. డి. నాగన్న మాట్లాడుతూ, వడ్డె ఓబన్న వంటి వీరుల స్ఫూర్తిని బీసీలు ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి బీసీలు బలోపేతం కావాలని, ఐక్యతతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. అనంతరం ఓర్సు రామసుబ్బయ్య మాట్లాడుతూ, వడ్డె ఓబన్న 1807 జనవరి 11న నంద్యాల జిల్లా సంజామల ప్రాంతంలోని రేనాటి గడ్డపై జన్మించారని గుర్తు చేశారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధ్యక్షుడిగా వ్యవహరిస్తూ రైతు బట్వారీ వ్యవస్థకు, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి వీరమరణం పొందారని తెలిపారు. బోయలు, చెంచులు, అణగారిన వర్గాలను సమన్వయం చేస్తూ బ్రిటిష్ పాలకులపై ధీటుగా పోరాడిన యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని వడ్డెరులు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే వడ్డె ఓబన్న జీవిత చరిత్రను ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ప్రధాన కూడళ్లలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు చంద్రగిరి మల్లేష్, పల్లపు హుసేనయ్య, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ్ సింగ్, శ్రీహరి, పెద్దన్న, శ్రీరామ్, శివపాములేటి, వెంకటేశ్వర నాయక్, ఆత్మకూరు డివిజనల్ ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దూదేకుల మీరాసాహెబ్, మరాఠి సంఘం జిల్లా అధ్యక్షులు రేకంధర్ సాయికృష్ణ, వైసీపీ నాయకులు మాబాషతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రెస్ క్లబ్ ముగ్గుల పోటీలు

**నేటి సాక్షి-మేడిపల్లి** మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించగా విజయవంతంగా ముగిసాయి. రెండు మండలాల ఆడపడుచులు పాల్గొన్నారు. పాల్గొన్న ఆడపడుచులు అందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందించారు. ప్రత్యేక బహుమతులుగా మొదటి బహుమతిగ మేడిపల్లి కి చెందిన ఆషాడపు స్రవంతి, రెండవ బహుమతి భీమారం కి చెందిన గుండేటి రవలి, మూడవ బహుమతి మేడిపల్లి జుంబర్తి ప్రసన్న విజేతలను మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి, దంపతులు విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశికి లోకి సంక్రమించడంతో మకర సంక్రాంతిగా కొత్త వెలుగులతో సంక్రాంతి పండగను జరుపు కుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండలప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏదులాపురం దయాకర్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ప్రెస్ క్లబ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ముఖ్య అతిథులు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు, భీమారం మండల ఎంపీడీవో నీరజ, ఆయా పార్టీల మండలాల అధ్యక్షులు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి



నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గుగ్గిళ్ళ రమేష్, సర్పంచులు సట్టా భూమేష్, పెట్టెరి రోజా నాగరాజు, యాగండ్ల మంజుల శ్రీనివాస్ గౌడ్, వేముల లింబాద్రి, ఉప సర్పంచ్ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చివేతపై ఫిర్యాదు

**నేటి సాక్షి తిరుపతి :**తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలో జరిగిన ఇల్లు కూల్చివేత ఘటనపై బాధితులు మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే, సాయినగర్ పంచాయతీకి చెందిన పి. జలజాక్షి తన కుటుంబంతో కలిసి 2013 సంవత్సరం నుంచి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు.అయితే ఈ నెల 3వ తేదీన అదే కాలనీకి చెందిన కవిత, చిట్టి అలియాస్ పీసీ పాయల్ తమ అనుచరులతో కలిసి వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు.నోటీసులు లేకుండానే జేసీబీతో ఇంటిని పూర్తిగా కూల్చివేయడంతో, తమ కుటుంబం రోడ్డున పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులకు పోలీసులు కూడా అండగా నిలిచారని బాధితులు ఆరోపించారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘానికి విన్నవించినట్లు తెలిపారు.



# ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- జనవరి 18న చలో ఖమ్మం - సిపిఐ పిలుపు
- సిపిఐ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలని తిరుపతిలో స్కూటర్ ర్యాలీ



**నేటి సాక్షి, తిరుపతి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా, సిపిఐ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ తిరుపతిలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ విగ్రహం, రైల్వే స్టేషన్ రోడ్డు, కర్ణాల వీధి, ఆర్‌సీ రోడ్డు, ఏఆర్ బైపాస్ రోడ్డు, బైరాగి పట్టెడ్డు మీదుగా సిపిఐ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఘన చరిత్రను పూర్తి చేసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ శతజయంతి ముగింపు సభను లక్షలాది మందితో నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభకు ప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు. దున్నేవానికే భూమి కావాలని భూసంస్కరణల కోసం పోరాడిన ఘనత సిపిఐదేనని గుర్తుచేశారు. గ్రామీణ వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, వీవీబీజీ రామ్‌జీ అనే కొత్త చట్టం తీసుకురావడం అత్యంత దారుణమని విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుంచే అనేక నిర్బంధాలు, కుట్ర కేసులను ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ అని కొనియాడారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పీపీపీ పేరుతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి అప్పగించడం సిగ్గుచేటని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని విమర్శించారు, జనవరి 18న ఖమ్మంలో సుమారు ఐదు లక్షల మందితో మహా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే. రాధాకృష్ణ, నగర కార్యదర్శి జె. విశ్వనాథ్, ఉదయ్ కుమార్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు కె. పద్మనాభ రెడ్డి, ఎన్. శివ, యం. రామకృష్ణ, చిన్నం కాలయ్య, గోవిందస్వామి, జె. నాగరాజు, రామచంద్రయ్య, శ్రీనివాసులు, అల్లాబక్షు, రాము, విజయ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



- స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించిన ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్, కలెక్టర్ బి సత్యప్రసాద్

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలోని స్వామి వివేకానంద విగ్రహానికి జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చీఫ్ మినిస్టర్ కప్ అవగాహనలో భాగంగా టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జగిత్యాల పట్టణం నుండి జగిత్యాల జిల్లా వివిధ మండలాలలో కొనసాగుతుందనీ తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు. యువత చెడు అలవాట్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా తన భవిష్యత్తును మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తి పెంచుటకు గత రెండు సంవత్సరాలుగా చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఈనెల 17 నుండి ఫిబ్రవరి 23 వరకు గ్రామ పంచాయతీల నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి రవి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడలకు సంబంధించిన కోచులు, క్రీడాకారులు, యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రజావానిలో పలు సమస్యలపై వినతులు

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు):** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.

## ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేటిసాక్షి : జగదేవపూర్ :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ రజిత పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బాలాజీ న్యూరో గజ్వేల్ వారి సహకారంతో తిగుల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వాహకులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అర్హనీయమన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అశ్విని కరుణాకర్ రెడ్డి, మల్లేశం, అశోక్, లక్ష్మి నరసింహులు, నీరజ కరుణాకర్, ఆంజనేయులు, వైద్యులు వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, నాయకులు భూమయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్):** మరికల్ మండల కేంద్రంలోని స్థానిక యువక మండలి భవన ప్రాంగణంలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నూతన మరికల్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో మరికల్ ఒక మండలి సభ్యులతో పాటు మరికల్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులకు దరఖాస్తుల స్వీకరణ



**నేటిసాక్షి, కరీంనగర్:** కరీంనగర్‌లోని డీసీసీ కార్యాలయంలో సోమవారం వివిధ పదవులను ఆశిస్తున్న పలువురు ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సమన్వయకర్త మహమ్మద్ గౌస్‌పాషాకు దరఖాస్తులను అందజేశారు. జిల్లా పరిధిలోని బ్లాక్, మండల కాంగ్రెస్ చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ అధ్యక్ష పదవులకు గాను దరఖాస్తులను సమర్పించారు.

# రాష్ట్రస్థాయి క్రీడల షెడ్యూల్ ప్రకటన



**నేటి సాక్షి,నల్లబెల్లి:** గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్-2వ ఎడిషన్ 2025 క్రీడా పోటీల క్రీడాజ్యోతితో ఎమ్మార్వో ముప్పు కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.వాయి ఆధ్వర్యంలో 44 రకాల క్రీడలు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరుగనున్నాయి.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 8 నుంచి 17వ తేదీ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు. క్రీడల షెడ్యూల్ ఇలా ఉంది: జనవరి 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయి, 28 నుంచి 31 వరకు మండల స్థాయి.ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి.ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి.ఈ క్రీడా మహాకుంభంలో చాలా మంది క్రీడాకారులు పాల్గొననున్నారని ఎమ్మార్వో తెలిపారు.క్రీడల ద్వారా గ్రామీణ యువతలో ఆటలాభిలాష పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అంటూ తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పుకృష్ణ, ఎంపీఓ రవి, ఎస్సై లక్ష్మారెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏపీఎం సుధాకర్,మండల అధికారులు,గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఆశ వర్కర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

హెచ్ఎం యాకూబ్ రెడ్డి



**నేటి సాక్షి, నల్లబెల్లి :** యువత క్రీడల్లో రాణించాలి. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం దేహదారుఢ్యం తో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని మండలంలోని రంగాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నం యాకుబ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యువజ్యోతి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న క్రీడలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాకూబ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తూ క్రీడలలో రాణించాలని యువతకు ఆయన సూచించారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు వ్యాయామము లభించి మంచి ఆలోచనలు రేకెత్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య,పోలీసులు జితేందర్,ఓదెలు,పీఈటీలు, జి.రవీందర్,జి బిక్షపతి. యు,శేఖర్, శ్రీకాంత్, విజేందర్, మహేష్, తోపాటు వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## సోఫీ షైన్‌తో శిఖర్ ధావన్ నిశ్చితార్థం!

భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన స్నేహితురాలు సోఫీ షైన్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. చాలా కాలంగా ఇద్దరూ ఒకరినొకరు డేట్ చేస్తున్నారు. మొదట్లో సీక్రెట్‌గా జరిగిన వ్యవహారాన్ని సోషల్ మీడియా ద్వారా అప్పుడప్పుడు వెల్లడిస్తూ వచ్చాడు. ఇప్పుడు ఏకంగా వారి నిశ్చితార్థం విషయాన్ని కూడా చెప్పేశారు. తన నిశ్చితార్థం ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ అభిమానులకు ఈ శుభవార్తను అందించాడు. సోఫీ కంటే ధావన్ 5 సంవత్సరాలు పెద్దవాడు. శిఖర్ ధావన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటోను షేర్ చేశాడు, ఇందులో శిఖర్, సోఫీ చేతిలో నిశ్చితార్థపు ఉంగరం ఉంది. శీర్షికలో, ధావన్ ఇలా రాశాడు, "నవ్వులు పంచుకోవడం నుంచి కలలను పంచుకోవడం వరకు, మా నిశ్చితార్థం కోసం వచ్చిన ప్రేమ, ఆశీర్వాదాలు, ప్రతి శుభాకాంక్షలకు నేను కృతజ్ఞుడను, ఎందుకంటే మేము కలిసి జీవించాలని నిర్ణయించుకున్నాము." అని రాసుకొచ్చాడు. సోఫీ ఐర్లాండ్‌కు చెందిన యువతి. ఆమె ఒక ప్రోడక్ట్ కన్సల్టెంట్. ప్రస్తుతం ఆమె అబుదాబిలోని ఒక కంపెనీలో సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ఆమె 1990లో జన్మించింది, ప్రస్తుతం ఆమె వయస్సు 36 సంవత్సరాలు. లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మార్కెటింగ్, మేనేజ్‌మెంట్‌లో చదువు పూర్తి చేసింది. 2023లో శిఖర్ ధావన్‌కు చాలా ఇబ్బందికరమైన సమస్యలు వచ్చాయి. బ్యాడ్ టైం నడిచింది. మొదటి భార్య ఆయేషా ముఖర్జీ వివాదాలు సాగాయి. కలిసి జీవించలేమని గ్రహించి ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. కుమారుడికి దూరం కావడంతో శిఖర్ ధావన్ చాలా భావోద్వేగానికి లోనయ్యాడు. వాటిని ఏమాత్రం తనలో దాచుకోలేదు. వాటిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ తన ఆలోచనలు పంచుకుంటూ పోస్ట్‌లు పెట్టాడు. కట్ చేస్తే ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో ధావన్ సోఫీ షైన్‌తో కనిపించి అందరికీ షాక్ ఇచ్చాడు. ఈ టోర్నమెంట్‌కు పాకిస్తాన్ ఆతిథ్యం ఇచ్చింది. కానీ భారత్ ఆ దేశం వెళ్లలేదు. తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడింది. దుబాయ్‌లోని ఒక రెస్టారెంట్‌లో సోఫీ షైన్‌ను మొదటిసారి కలిసినట్లు ధావన్ చెప్పారు. ఆ రోజున కామోఫ్లాజ్ ట్రౌజర్స్, జాకెట్‌లో సోఫీ చాలా అందంగా కనిపించిందని క్రికెటర్ చెప్పాడు. మొదటి సమావేశం గురించి మాట్లాడుతూ, ధావన్ అందమైన ముఖం, అల్లరి కళ్ళతో ఆకర్షితుడైనట్లు సోఫీ చెప్పారు. నిశ్చితార్థం చేసుకున్న శిఖర్ ధావన్ సోఫీ షైన్ కలిసి ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు కూడా చేస్తున్నారు. ధావన్ అతనితో చాలా ఫన్నీ వీడియోలను షేర్ చేశాడు. వార్తల ప్రకారం, వచ్చే నెలలో శిఖర్ , సోఫీ వివాహం జరగనుంది.

## రిజ్వాన్‌కు భారీ అవమానం..

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో సోమవారం సిడ్నీ థండర్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. మెల్బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడుతున్న పాకిస్థాన్ స్టార్ మొహమ్మద్ రిజ్వాన్‌ను, అతని నెమ్మదైన బ్యాటింగ్ కారణంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ ఇన్నింగ్స్ మధ్యలోనే వెనక్కి పిలిపించారు. దీంతో బీబీఎల్ చరిత్రలో 'రిటైర్డ్ అవుట్గా అయిన తొలి విదేశీ ఆటగాడిగా రిజ్వాన్ నిలిచాడు. సిడ్నీ థండర్‌తో జరిగిన ఈ పోరులో మెల్బోర్న్ రెనెగేడ్స్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన మొహమ్మద్ రిజ్వాన్ క్రీజులో పాతుకుపోయినప్పటికీ, ఆశించిన స్థాయిలో పరుగులు రాబట్టలేకపోయాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో భారీ షాట్లు ఆడాల్సిన సమయంలో రిజ్వాన్ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఆయన 23 బంతుల్లో కేవలం 26 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్సర్) మాత్రమే చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 113 దగ్గరే ఆగిపోవడంతో, స్కోరు బోర్డు వేగం తగ్గింది. ఇన్నింగ్స్ 18 ఓవర్లు ముగిసే సమయానికి మెల్బోర్న్ జట్టు 154/5 స్కోరుతో ఉంది. ఇన్నింగ్స్ ముగియడానికి ఇంకా 12 బంతులు మాత్రమే మిగిలి ఉండటంతో, భారీ హిట్టర్లు అవసరమని కెప్టెన్ విల్ సదర్లాండ్ భావించారు. డగౌట్ నుంచి సిగ్నల్ రావడంతో, రిజ్వాన్ ఎటువంటి గాయం లేకపోయినప్పటికీ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారం దీనిని 'రిటైర్డ్ అవుట్గా పరిగణిస్తారు. రిజ్వాన్ స్థానంలో స్వయంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ క్రీజులోకి వచ్చాడు. అయితే ఈ మాస్టర్ ప్లాన్ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సదర్లాండ్ ఎదుర్కొన్న మొదటి బంతికే రన్ అవుట్ అయి పెవిలియన్ చేరాడు. చివరి రెండు ఓవర్లలో రెనెగేడ్స్ జట్టు కేవలం 16 పరుగులు మాత్రమే జోడించగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. పాక్ ఆల్ రౌండర్ హసన్ ఖాన్ (31 బంతుల్లో 46) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో మొహమ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశాజనకంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో ఆయన కేవలం 167 పరుగులు మాత్రమే చేశాడు. ఆయన ఓవరాల్ స్ట్రైక్ రేట్ 101 గా ఉండటం టీ20 ఫార్మాట్‌లో ఆందోళన కలిగించే అంశం. పాకిస్థాన్ వైట్ బాల్ కెప్టెన్ అయిన రిజ్వాన్‌ను ఇలా మధ్యలోనే వెనక్కి పిలిపించడం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. గతంలో ఐపీఎల్‌లో రవిచంద్రన్ అశ్విన్ ఇలాంటి సాహసం చేయగా, ఇప్పుడు బీబీఎల్‌లో రిజ్వాన్ రూపంలో మరో ఉదాహరణ కనిపిస్తోంది. జట్టు ప్రయోజనాల కోసం ఆటగాళ్లను రిటైర్డ్ అవుట్ చేయడం ఆధునిక క్రికెట్‌లో ఒక వ్యూహంగా మారుతోంది.

# బ్యాటింగ్ శైలిని పూర్తిగా మార్చేసుకున్న కోహ్లీ

క్రికెట్ ప్రపంచంలో విరాట్ కోహ్లీ ఒక రన్ మెషీన్. గత దశాబ్ద కాలంగా అతను క్రీజులో ఉన్నాడంటే స్కోరు బోర్డు పరుగులెడుతుందని ఫ్యాన్స్‌కు నమ్మకం. అయితే నిన్నటి వరకు మనం చూసిన కోహ్లీ వేరు, ఇప్పుడు చూస్తున్న కోహ్లీ వేరు. సాధారణంగా విరాట్ క్రీజులోకి రాగానే కొంచెం సమయం తీసుకుని, సెటిల్ అయ్యాక గేర్ మారుస్తుంటాడు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఆడిన తీరు చూస్తే, కోహ్లీ తన బ్యాటింగ్ ఫిలాసఫీని పూర్తిగా మార్చేసుకున్నాడని అర్థమవుతోంది. వడోదరలో జరిగిన మ్యాచ్?లో కోహ్లీ ఫస్ట్ మూడు బంతుల్లోనే బౌండరీ బాదేశాడు. రాయ్‌పుర్, రాంచీ మ్యాచ్‌ల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. బౌలర్ ఎవరైనా సరే, క్రీజులోకి రాగానే తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నాడు. గతంలో ఇన్నింగ్స్?ను హోల్డ్ చేసే యాంకర్ రోల్ పోషించిన విరాట్ ఇప్పుడు మాత్రం ఎదురుదాడితో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అనవసరంగా వెయిట్ చేయకుండా మన స్ట్రెంగ్త్ మీద నమ్మకంతో కౌంటర్ ఎటాక్ చేయాలి అని కోహ్లీ స్వయంగా తన కొత్త ఫార్ములాను బయటపెట్టాడు. విరాట్ కోహ్లీ ఇప్పుడు ఏ రికార్డు కోసమో లేక తనని తాను నిరూపించుకోవడానికో ఆడటం లేదు. అన్నీ సాధించాక వచ్చే ఒక రకమైన స్వేచ్ఛ అతని బ్యాటింగ్ లో కనిపిస్తోంది. టెస్ట్, టీ20 రిటైర్మెంట్ తర్వాత వన్డేలలో మళ్ళీ స్ట్రాంగ్ రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, తనలోని పాత ప్యాషన్?ను వెతుక్కుంటున్నట్లు కనిపిస్తోంది. గణాంకాలు చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. అక్టోబర్ నుంచి ఆడిన ఏడు మ్యాచుల్లో విరాట్ 106 స్ట్రైక్ రేట్‌తో 469 పరుగులు చేశాడు. ఇది అతని కెరీర్ యావరేజ్ స్ట్రైక్ రేట్ (93.7) కంటే చాలా ఎక్కువ. రికార్డుల భారం దింపేసి ఆడుతుండటం వల్లే ఈ అద్భుతమైన ఫామ్ సాధ్యమవుతోంది. కోహ్లీ ప్రస్తుత బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే



కెప్టెన్ రోహిత్ శర్మ పద్ధతి గుర్తొస్తుంది. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 వరల్డ్ కప్‌లలో రోహిత్ కూడా ఇదే తరహా అగ్రెసివ్ మైండ్ సెట్‌తో ఆడి సక్సెస్ అయ్యాడు. వ్యక్తిగత రికార్డుల కంటే టీమ్‌కి మంచి ఆరంభం ఇవ్వడమే లక్ష్యంగా రోహిత్ బ్యాట్ ఝులిపించాడు. ఇప్పుడు విరాట్ కూడా అదే బాటలో నడుస్తున్నాడు. నెంబర్ 3 లో బ్యాటింగ్‌కి వచ్చే కోహ్లీ, బౌలర్లు సెటిల్ అవ్వకముందే వారి లయను దెబ్బతీస్తూ టీమ్ ఇండియాను సేఫ్ జోన్‌లో కూర్చోబెడుతున్నాడు. విరాట్‌లో వచ్చిన ఈ మార్పు కేవలం బ్యాటింగ్‌లోనే కాదు, తన ఆలోచనా విధానంలో కూడా కనిపిస్తోంది. "నేను ఇప్పుడు మైలురాళ్ల గురించి ఆలోచించడం లేదు, టీమ్‌ని కంఫర్టబుల్ పొజిషన్‌లో ఉంచడమే నా గోలు అని అతను ఓ క్లారిటీ ఇచ్చేశాడు. టెక్నిక్‌లో మార్పులు కంటే మెంటల్‌గా అతను ఎంత స్ట్రాంగ్‌గా ఉన్నాడనేది అర్థమవుతుంది. మెల్లగా ఆడుతూ వికెట్ ఇచ్చుకునే కంటే, తన బలాన్ని నమ్ముకుని అటాక్ చేయడం మంచిదని అతను భావిస్తున్నాడు. ఈ క్లారిటీయే అతన్ని క్రికెట్‌లో మళ్లీ తిరుగులేని వీరుడిగా మారుస్తోంది. వడోదర, రాయ్‌పుర్‌లలో కోహ్లీ కొట్టిన బౌండరీలు కేవలం రన్స్ మాత్రమే కాదు, ప్రత్యర్థులకు అతను ఇస్తున్న హెచ్చరికలు. తన ఆటను మార్చుకుంటూ మోడరన్ క్రికెట్ డిమాండ్స్‌కి తగ్గట్టుగా అతను అప్డేట్ అవుతున్నాడు. వయసు పెరుగుతున్నా తన ఫిట్‌నెస్, ఆకలి ఏమాత్రం తగ్గలేదని విరాట్ నిరూపిస్తున్నాడు. కెరీర్ చివరి దశలో ఉన్నా కూడా ఇంతటి ఎనర్జీతో, భయం లేకుండా ఆడటం నిజంగా గ్రేట్ అని చెప్పాలి. కింగ్ కోహ్లీ ఇదే జోరు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో టీమ్ ఇండియా మరిన్ని విజయాలను అందుకోవడం ఖాయం.

## వైభవ్ సూర్యవంశీ దెబ్బకు కోహ్లీ, గిల్ రికార్డులు బద్దలు

భారత క్రికెట్‌లో మరో అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దిగ్గజాల దృష్టిని ఆకర్షిస్తున్నాడు బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ. ప్రస్తుతం జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లలో పరుగుల వరద పారిస్తున్న ఈ యువ ఆటగాడు, త్వరలో జరగనున్న యూ19 వరల్డ్ కప్ 2026లో టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పేరిట ఉన్న భారీ రికార్డులను తుడిచిపెట్టేందుకు సిద్ధమయ్యాడు. యూత్ వన్డే కెరీర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో వైభవ్ వేగంగా దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచ్‌ల్లోనే 973 పరుగులు సాధించాడు. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో మొత్తం 978 పరుగులు చేశాడు. అంటే, వైభవ్ మరో 6 పరుగులు చేస్తే చాలు, కోహ్లీ రికార్డును అధిగమించి ముందుకు వెళ్తాడు. కేవలం కోహ్లీ మాత్రమే కాదు, ప్రస్తుత టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ రికార్డు కూడా వైభవ్ టార్గెట్‌లో ఉంది. గిల్ తన యూ19 వన్డే కెరీర్‌లో 1149 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఫామ్ చూస్తుంటే, రాబోయే అండర్-19 ప్రపంచ కప్‌లోనే ఈ మార్కును సులువుగా దాటే అవకాశం కనిపిస్తోంది. కేవలం 13 ఏళ్ల వయసులోనే యూత్ వన్డేల్లో సెంచరీ చేసిన రికార్డు వైభవ్ సొంతం. ?సిక్సర్ల కింగ్: యూత్ వన్డేల్లో అత్యధికంగా 80కి పైగా సిక్సర్లు బాదిన రికార్డు కూడా ఈ చిన్నారి ఆటగాడి ఖాతాలోనే ఉంది. ?రాబోయే యూ19 వరల్డ్ కప్‌లో వైభవ్ సూర్యవంశీ ఏ రేంజ్‌లో చెలరేగుతాడో అని క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. తన పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు నిద్రలేకుండా చేస్తున్న ఈ 'వండర్ కిడ్డ భవిష్యత్తులో భారత సీనియర్ జట్టులో కూడా సంచలనం సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



## మారిన బంగ్లాదేశ్ మ్యాచ్‌ల వేదికలు..


2026 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌ల వేదికలు మారవచ్చు అని తెలుస్తోంది. ఈ మేరకు బీసీసీఐ ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వేదిక శ్రీలంకలో ఉంటుందా లేదా భారతదేశంలోని మరొక నగరానికి మారుస్తారా అనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది? 2026 టీ20 ప్రపంచ కప్‌ను ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక నిర్వహించనున్న సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ జట్టు అన్ని గ్రూప్ మ్యాచ్‌లు మొదట కోల్‌కతా, ముంబైలలో జరగాల్సి ఉంది. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, బంగ్లాదేశ్ మ్యాచ్‌ల వేదికను శ్రీలంకకు మార్చే అవకాశం లేదు. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను దక్షిణ భారతదేశానికి మార్చే అవకాశం ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. దీని అర్థం కోల్‌కతా, ముంబైలకు బదులుగా చెన్నై, తిరువనంతపురంలో మ్యాచ్‌లు నిర్వహించవచ్చు అని తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలకు ప్రతిస్పందనగా బంగ్లాదేశ్ ఆటగాడు ము-స్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి బీసీసీఐ బహిష్కరించింది. ఈ చర్యకు ప్రతిస్పందనగా, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను మార్చాలని ఐసీసీకి ఇమెయిల్ పంపింది. బంగ్లాదేశ్ తన మ్యాచ్‌లను భారతదేశం నుంచి శ్రీలంకకు మార్చాలని కోరింది. భద్రతా సమస్యలను పేర్కొంటూ భారతదేశంలో ఆడకూడదని తన ఇమెయిల్‌లో కోరికను వ్యక్తం చేసింది. ఇటీవలి నివేదికలు బంగ్లాదేశ్ మ్యాచ్‌ల వేదిక మార్పును సూచిస్తున్నాయి. అయితే, ఇది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు డిమాండ్ వల్ల జరిగిందా లేదా అని చెప్పడం కష్టం, ఎందుకంటే ఇది బీసీసీఐ నిర్ణయం అని నివేదికలు సూచిస్తున్నాయి. 2026 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ తన ప్రచారాన్ని ఫిబ్రవరి 7న ప్రారంభించనుంది. షెడ్యూల్ ప్రకారం, అది తన మొదటి మ్యాచ్‌ను వెస్టిండీస్‌తో కోల్‌కతాలో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత, ఫిబ్రవరి 9న ఇటలీతో, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌లు కూడా కోల్‌కతాలోనే జరగనున్నాయి. బంగ్లాదేశ్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్‌తో ఆడనుంది.

## ఆయుష్ బదోనికి పిలుపు!

న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఆడుతున్న భారత్ జట్టులో మార్పులు చేర్పులు జరిగాయి. బౌలింగ్ చేస్తున్నప్పుడు గాయపడ్డ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆయుష్ బదోనీకి పిలుపునిచ్చారు. వన్డే సిరీస్‌లో భాగంగా వడోదరలో ఆదివారం జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వాషింగ్టన్ సుందర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతని స్థానంలో ఆయుష్ బదోనిని ప్రకటించింది. మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. దీంతో ఆ రెండు మ్యాచ్‌లకు వాషింగ్టన్ స్థానంలో బదోని ఆడనున్నాడు. నవరి 14, 18 తేదీల్లో భారత్, న్యూజిలాండ్ మధ్య రెండో, మూడో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. , వాషింగ్టన్ సుందర్ స్థానంలో భారత జట్టులో ఇప్పుడు బదోని చేరాడు. ఆయుష్ బదోని ఎవరు, అతను మొదటిసారిగా టీమ్ ఇండియా జట్టులోకి ఎందుకు ఎంపిక చేశారు. అలాంటి ఫెర్ఫార్మెన్స్ యన ఏం చేశాడో ఇక్కడ తెలుసుకోండి. ఆయుష్ బదోని డిసెంబర్ 3, 1999న ఢిల్లీలో జన్మించాడు, అయితే అతను వాస్తవానికి ఉత్తరాఖండ్‌కు చెందినవాడు. అతని కుటుంబం దేవప్రయాగ్ బ్లాక్‌లోని చిన్న గ్రామం సిలోడ్‌కు చెందినది. వాస్తవానికి ఉత్తరాఖండ్‌కు చెందిన అతని కుటుంబం తరువాత ఢిల్లీకి షిఫ్ట్ అయ్యింది, దీని కారణంగా ఆయుష్ తన బాల్యాన్ని ఢిల్లీలోనే గడిపాడు. ఆయుష్ బదోనికి చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే చాలా ఇష్టం. 9 సంవత్సరాల వయస్సులోనే క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రాక్టీస్ ప్రారంభించాడు. కుమారుడి టాలెంట్ గుర్తించిన తండ్రి బదానిని సోనెట్ క్రికెట్ అకాడమీలో కోచింగ్ కోసం జాయిన్ చేశాడు. అప్పటి వరకు తండ్రి వద్దే శిక్షణ తీసుకున్నాడు. అంటే వాస్తవానికి అతని మొదటి కోచ్ అతని తండ్రి వివేక్ బదోని అయ్యారన్నమాట. వివేక్ తన కొడుకులో క్రికెట్ పట్ల ఉన్న మక్కువను చూసి బంతి, బ్యాట్‌ను ఎలా ఉపయోగించాలో నేర్పించడం ప్రారంభించాడు. వివేక్ బదోని వృత్తిరీత్యా డాక్యుమెంటరీ సినిమాలు తీస్తారు. ఆయుష్ తల్లి, విభ బదోని వృత్తిరీత్యా స్కూల్ టీచర్. బదాని ఆసక్తిని గమనించిన తండ్రి వివేక్ ఇంటి పైకప్పును నెట్ ప్రాక్టీస్ ఏరియాగా మార్చారు. ఆయుష్ ఇక్కడే నెట్ ప్రాక్టీస్ చేసేవాడు. 26 ఏళ్ల ఆయుష్ బదోని దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ తరపున ఆడాడు. ఐపీఎల్లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం చేశాడు. 2022లో లక్నో సూపర్ జెయింట్స్ బదోనిని 20 లక్షల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. అప్పటి నుంచి అతను ఈ జట్టు కోసం ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026లో అతనికి 4 కోట్ల రూపాయల భారీ జీతం లభించనుంది.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | మంగళవారం 13 జనవరి 2026




# నిఖిల్ స్వయంభు పై పెరుగుతున్న అంచనాలు

విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

# తెలుగు తెరపై సంక్రాంతి సందడి

## రాజాసాబ్‌తో మొదలైన వసూళ్ల జోరు

సంక్రాంతి పండగకు వచ్చే ప్రతి సినిమానీ ప్రేక్షకులు ఆదరిస్తారనే ఓ భరోసా పరిశ్రమలో కనిపిస్తుంటుంది. అందుకే పండగే లక్ష్యంగా పలు సినిమాలు తెరకెక్కుతూ ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఈసారి పండగకు ప్రేక్షకుల ముందుకొస్తున్న తెలుగు సినిమాలు.. ఐదు. వాటిలో అగ్ర కథానాయకుల సినిమాలున్నాయి, యువ తారల సినిమాలూ ఉన్నాయి. వీటన్నిటి థియేట్రికల్ వ్యాపార లావాదేవీల విలువ రూ.600 కోట్లు పైమాటే అనేది పరిశ్రమ వర్గాల లెక్క. ఇదివరకు ఏ సీజన్‌లోనూ ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరగలేదు. ఈ సినీ సంక్రాంతి ఎంత తిరిగి రాబట్టుకుంటుందో కానీ... ప్రేక్షకుల్లో ఉత్సాహం మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలంగాణలో ముందస్తు ప్రదర్శనలు లేకపోయినా, తొలి ఆట తర్వాత మిశ్రమ స్పందన వచ్చినా 'ది రాజాసాబ్' తొలి రోజు వసూళ్లు అదిరి పోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ మేనియాకి తగ్గట్టుగానే తొలి రోజూ రూ.112 కోట్లు వసూళ్లు వచ్చాయని నిర్మాత తెలిపారు. రెండో రోజూ స్థిరమైన వసూళ్లతో సినిమా థియేటర్లని కళకళలాడించింది. సినిమాకి మిశ్రమ స్పందన లభించిన తర్వాత చిత్ర బృందం వెంటనే స్పందించి, కొన్ని కొత్త సన్నివేశాల్ని జోడిస్తూ అనవసరమైన సన్నివేశాల్ని తొలగించి సినిమాకి వేగం పెరిగేలా చేసింది. అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా ఇప్పటికే 2 మిలియన్ డాలర్ల మార్క్‌ని అధిగమించింది. ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనల తోనే విడుదలైన చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్‌గారు' సినిమాకీ అదిరిపోయే ప్రారంభం దక్కింది. అమెరికాలో ప్రీమియర్ షోల తోనే ఈ సినిమా మిలియన్ డాలర్ మార్క్‌కి చేరువైపోయింది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన సినిమా కావడం, విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న అనిల్ రావిపూడి దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటైన ప్రారంభ వసూళ్లతోనే ఈ సినిమా ప్రదర్శితమవుతోంది. ఈసారి విడుదలవుతున్న ప్రతి సినిమా కూడా వినోదానికి గ్యారెంటీ అన్నట్టుగా ఊరించాయి. అన్ని సినిమాలూ కుటుంబ వినోదంతో రూపొందిన సినిమాలు కావడమే అందుకు కారణం. 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', అదే రోజున శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటి ప్రచార చిత్రాలు వినోదంతో ఊరిస్తున్నాయి. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ మూడు సినిమాలు పరిమిత వ్యయంతో రూపొందినవే. అయితే పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదినీ అలరించే వినోదంతో వచ్చిన చిన్న సినిమాలూ గతంలో ఘన విజయాల్ని అందుకున్నాయి. అందుకే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి పండగ సినిమాపైనా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి.













# తొలిరోజే మన శకర వరప్రసాద్ గారు.. జోరు



పండగకు వస్తున్నారు.. అంటూ టాలీవుడ్‌లో పండగ తీసుకొచ్చారు మన శంకరవరప్రసాద్ గారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌టాక్‌తో అలరిస్తోంది. చాలా రోజుల తర్వాత వింటేజ్ చిరును చూశామంటూ అభిమానులు సంబర పడుతున్నారు. దీంతో ప్రీమియర్స్ పూర్తికాగానే మూవీ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. చిరంజీవితో పాటు అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పెద్ద పండగకు భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. దీంతో టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా చిరు ఈ సినిమాతో మరో ఘనత సాధించారు. ప్రీమియర్స్‌లోనే వన్ మిలియన్ డాలర్లరు వసూలు చేసిన చిరు రెండో చిత్రంగా ఇది నిలిచింది. మరోవైపు ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మైషోలో 24 గంటల్లో 2లక్షల 86వేల టికెట్స్ అమ్ముడైనట్లు పేర్కొంది.




# సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# శోభితా ధూళిపాళ్ల.. చీకటిలో!

శోభితా ధూళిపాళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'చీకటిలో'. అమెజాన్ ప్రైమ్ వేదికగా జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. న్యూస్ ఛానల్‌లో యాంకర్ జాబ్ మానేసి సొంతంగా ఛానల్ పెట్టి స్నేహితుల హత్యల వెనక ఉన్న కారణాన్ని కనిపెట్టే సంధ్య పాత్రలో శోభిత కనిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ట్యాగ్ చేసినందుకే హత్య చేశాడా.. అంటూ ఆసక్తికరమైన ప్రశ్నతో ముగించిన ఈ ట్రైలర్‌ను మీరూ చూసేయండి.



# 'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం



'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని విజయ్ అభిమానులపై నటుడు, నిర్మాత దేవ్ రామ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు బుక్ మై షోలో నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారని సినిమాను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదన్నారు. నెగెటివ్ రివ్యూలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ల ను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన కొందరు విజయ్ ఫ్యాన్స్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు. థియేటర్‌ల వద్ద ఉద్దేశపూర్వకంగా 'పరాశక్తి'కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. మీ సినిమా (జననాయగన్)కు పోటీగా మేం విడుదల చేసినందుకే ఇలా చేస్తున్నారా?. ఈ కారణంగా మా సినిమాను దెబ్బతీసే హక్కు మీకు లేదు. మేం ముందుగా విడుదల తేదీని ప్రకటించాం. మేం మీ సినిమాను అడ్డుకోవడానికి ప్రయత్నించలేదు కదా.. మరెందుకు ఇలా చేస్తున్నారు. 'జననాయగన్'కు వచ్చినట్లే మాకు కూడా సెన్సార్ సమస్యలు వచ్చాయి. విడుదలకు 18 గంటల ముందు వరకు మేం కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. సీబీఎఫ్‌సీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లాం. నెగెటివ్ రివ్యూలు, పాత వీడియోలు ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేయాలని చూడడం, థియేటర్‌లో రాజకీయ నినాదాలు చేయడం. బుక్ మై షోలో రేటింగ్ తగ్గించడం.. ఇలాంటి పనులు చేసే వారికి పోటీ అని చెప్పే హక్కు లేదు. గతేడాది విడుదలైన ఓ పెద్ద సినిమాకు కూడా ఇలానే చేశారు. ఇది ఇండస్ట్రీకి మంచిది కాదు. పరాశక్తి చాలా గొప్ప సినిమా' అని తన ఎక్స్ పోస్ట్‌లో దేవ్ రామ్‌నాథ్ రాసుకొచ్చారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



నేటిసాక్షి, కరీంనగర్: కరీంనగర్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డెరెక్టర్ బంద శ్రీనివాస్‌సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 5 నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి, భోజనం, పుస్తకాలు, స్టైఫండును అందజేస్తామన్నారు. బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు శిక్షణ ఉంటుందని, డిగ్రీ ఉత్తీర్ణులెన వారు httptsstudycirclecoin ద్వారా దరఖాస్తు ఈనెల 20లోగా చేసుకోవాలని సూచించారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు మండలం ఆచార్యగూడెం గ్రామం లోఈ విశ్వానికే నవ ఉత్తేజాన్ని కలిగించే వ్యక్తి స్వామి వివేకానంద డాక్టర్ చీజ రంగాచార్యులు స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా నేషనల్ యూత్ డే ఆచార్యులగూడెంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన రంగాచార్యులు గారు వివేకానంద జీవిత చరిత్ర గురించి చెబుతూ చికాగో నగరం లో జరిగిన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు చెబుతూ వివేకానందుడు యొక్క ప్రసంగాన్ని కూలంకషంగా వివరించారు నేటి యువత వివేక నందు స్ఫూర్తిగా తీసుకొని జీవితాల్లో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు రాజకీయాలకతీతంగా, సామరస్యంగా వివేకానందుని జయంతి కార్యక్రమం జరుపుకోవడం గొప్ప విశేషం అని ఈ గొప్పతనం గ్రామ ప్రజలకు చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేశారు

## నూతన ఎస్సై కి సన్మానం



**నేటి సాక్షి చిలుకూరు:** ఈ రోజు నూతన SIగా ఉద్యోగ బాధ్యతలలో చేరిన చిలుకూరు మండల SIహనుమా నాయక్ సార్‌కి విషెస్ తెలియజేసిన గ్రామ టీడీపీ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే స్టేషన్ లో కానిస్టేబుల్‌గా చేసి తిరిగి మళ్ళీ SIగా మా మండలానికి రావడం మాకు చాలా మంచి పరిణామంగా తెలియజేస్తూ పలువురు నాయకులు శాలువా బొకే అందజేసి welcome చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కొల్లు నర్సయ్య గారు టీడీపీ పార్టీ గ్రామ శాఖ అధ్యకుడు గుండు వీరబాబుగారు మరియు టీడీపీ మండలం అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ దొడ్డ గురవయ్య, కొండా సోమయ్య గారు,వార్డు సభ్యులు తలారి పుల్లారావుల బెల్లంకొండ లక్ష్మయ్య గారు,మరీదు శ్రీను, మాజీవార్డ్ మెంబర్ మస్తాన్, పొందూరు నాగరాజు, సిద్దిల శ్రీనివాసరావు గారు,కైలాసపు శ్రీనివాసరావు, పట్ట నాగరాజు, చిలువేరు సురేష్, అభినందనలు తెలియజేసారు.


## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**నేటి సాక్షి,నారాయణపేట,(ఇమామ్ సాబ్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మరికల్ శాఖ ఆధ్వర్యంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరికల్ పూర్వ ఏబీవీపీ నాయకులు మంగలి వేణుగోపాల్ ,జి.రాజేష్ యాదవ్ , చెన్నయ్య,పోలమణి రమేష్,సీమ శివకుమార్ బొందలకుంట రాజు,పాల్గొన్నారు. మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్రను తెలియజేస్తూ దేశంలోని విద్యార్థినీ విద్యార్థులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని జీవించాలని అలాగే సంకల్పానికి సాహసంతోడైతే యువత మరో ప్రపంచం సృష్టిస్తుంది. తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యజ్ఞ భారత్,నగర ఉపాధ్యక్షులు సురీటీ.బన్నీ, వసంత్ కుమార్, రవి, వెంకటేష్, శివానంద్, తదితర కార్యకర్తలు గ్రామ పెద్దలు మొగిలి , చైతన్య సాయి తేజ పాల్గొన్నారు.

# బాధల బిందువు విశ్వకవిత కవి

- అలిశెట్టి ప్రభాకర్
- అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి-వర్ధంతి సందర్భంగా



**నేటి సాక్షి జగిత్యాల:(పూరెల్ల బాపు):** ఇది కేవలం పుట్టినరోజు వేడుక మాత్రమే కాదు. ఇది కేవలం వర్ధంతి నివాళి కూడా కాదు. ఇది కవిత్వం ఒక ఆయుధంగా మారిన రోజుకు గుర్తు. ఈ తేదీ ఒక వ్యక్తిని కాదు ఒక కవితా దృక్పథాన్ని మళ్లీ మన ముందుకు తీసుకొస్తుంది. ఆ దృక్పథానికి పేరు – అలిశెట్టి ప్రభాకర్. తన కన్నీళ్లను కాదు ప్రజల కన్నీళ్లను రాసిన కవి. కవులు చాలామందే ఉంటారు. కానీ కాలాన్ని గాయపరిచి, సమాజం గుండెల్లో శాశ్వతంగా ముద్ర వేసినవారు అరుదు. అలిశెట్టి ప్రభాకర్ అలాంటి అరుదైన కవి. తన జీవితంలో ఎదురైన దుఃఖాన్ని అతడు వ్యక్తిగత వేదనగా మలుచుకోలేదు. అదే దుఃఖాన్ని సామూహిక చైతన్యంగా మార్చాడు. 11 ఏళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, కుటుంబ భారం మోసిన బాలుడు ఆ బాధను శాపంగా కాకుండా శిల్పంగా మలిచాడు."బాధ అనేది తప్పించుకోవాల్సినది కాదు రాయాల్సినది" అనే తొలి పాఠమే అతడి జీవితాన్ని మలిచింది. అందుకే అతని కవితల్లో ప్రేమ తక్కువ ప్రజలు ఎక్కువ.

### కెమెరా కన్ను కవితా మనసు

అలిశెట్టి కవిత్వాన్ని అర్థం చేసుకోవాలంటే అతడి వృత్తి జీవితాన్ని చూడాల్సిందే. చిత్రకారుడిగా రేఖలతో మొదలైన ప్రయాణం, ఫోటోగ్రాఫర్‌గా లెన్స్ వెనక నిలబడి మనుషుల ముఖాల్లోని నిజాన్ని పట్టుకుంది. సిరిసిల్లలో ఫోటోగ్రఫీ నేర్చుకొని, జగిత్యాలలో పూర్ణిమ స్టూడియో, కరీంనగర్‌లో స్టూడియో శిల్పి, హైదరాబాద్‌లో స్టూడియో చిత్రలేఖ కెమెరాతో ముఖాలను బంధించాడు, కలంతో గుండెలను బంధించాడు. ఫోటోగ్రాఫర్‌గా చూసిన ప్రతి ముఖంకవిగా అతడిలో ఒక కవితగా మారింది. అందుకే అలిశెట్టి కవితల్లో అలంకారం లేదు నిజం ఉంటుంది.

### 'సిటీ లైఫ్' - నగర నాగరికతపై మౌన తిరుగుబాటు

హైదరాబాద్‌లో స్థిరపడ్డ తర్వాత ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ల పాటు వచ్చిన 'సిటీ లైఫ్' మినీ కవితలు అవి నగరానికి రాసిన ప్రేమలేఖలు కావు. అవి నగర వ్యవస్థపై రాసిన ప్రశ్నల పత్రాలు. ఆఫీసు టైమ్ కార్డుల వెనుక దాగిన శ్రమ, బస్తీల ఆకలి, ఫుట్‌పాత్‌లపై నిద్రించే జీవితం ఇవన్నీ అతడి కవితల్లో నగరానికి అద్దంలా నిలిచాయి. అలిశెట్టి నగరాన్ని అలంకరించలేదుల నగరాన్ని అనావరణం చేశాడు.

### వేశ్య జీవితంపై కవిత కాదు

### సామాజిక నిందన

తను శవమై
ఒకరికి వశమై
తనువు పుండై
ఒకరికి పండై
ఎప్పుడూ ఎడారై
ఎందరికో ఒయాసిస్సై

ఇది కవితా ప్రయోగం కాదు.
ఇది సమాజపు క్రూరతపై వేసిన అభియోగ పత్రం.
క్రియ లేదు.
వ్యాకరణం లేదు.
పూర్తి వాక్యాలు లేవు.
కానీ పూర్తి జీవితపు శవనాట్యం ఉంది.
సెక్స్ వర్కర్ల జీవితాన్ని
కన్నీరు లేకుండా, నినాదం లేకుండా
సమాజం గుండెల్లోకి దూర్చిన కవిత ఇది.
ఇది చదివాక మౌనంగా ఉండడం కూడా
ఒక నేరమే.

### 'శిల్పం' - సాధనపై సంపాదకీయ వ్యాఖ్య

చెక్కకముందు బండ
శిక్షణ పొందకముందు మొండి
ప్రతిభ వెనకాల ఎంతో ప్రయాస
కాలానికి వదలకు భరోసా
ఈ నాలుగు పంక్తులు
ప్రతిభపై ఉన్న రొమాంటిక్ అపోహలకు సమాధి.
అలిశెట్టి చెబుతున్నాడు –
ప్రతిభ వరం కాదు.
శ్రమతో చెక్కబడే శిల్పం.
ఇది కవిత కాదౌ
యువతకు ఇచ్చిన జీవన సందేశం.

### 'జీవితం' స్వార్థరహిత మనిషికి మానిఫెస్టో

ఈ వృక్షం
నువ్వు ఉపిపోసుకోడానికి వినియోగింపబడ్డది కాదు
స్వయం కృషిని
శాఖోపశాఖలుగా విస్తరింపజేసుకొమ్మని
వృక్షం నీడ ఇస్తుంది.
ఫలమిస్తుంది.
తానేమీ కోరదు.
అలిశెట్టి కవిత్వంలో
ఈ వృక్షమే ఆదర్శ పౌరుడు.
సమాజంలో పుట్టినవాడౌ
సమాజానికే ఉపయోగపడాలౌ
అనే భావాన్ని
ఇంత తేలికగా, ఇంత లోతుగా చెప్పిన కవి అరుదు.

### గణిత కవి - బాధలకు సూత్రం వెతికినవాడు

సామాన్యుడి జీవితంలో ఒకే బిందువౌ
ఆ బిందువుని ఆధారంగా గీసుకునే వృత్తాలే
సంపదలు, సౌఖ్యాలు, సౌధాలు
ఇది కవిత కాదు.

### చరిత్ర రాయని గణితం.

చెమట బిందువు
కన్నీటి బొట్టు
ఈ రెండింటినీ పరిశోధించిన కవి అలిశెట్టి.
బాధను భావోద్వేగంగా మాత్రమే కాదు,
తాత్వికంగా అర్థం చేసుకున్నాడు.

### నిరాశకు వ్యతిరేకంగా నిలిచిన కవి

ఎన్నెన్ని గాయపడిన ఉదయాల్ని సంకలనంగా మార్చినా
నిరంతరం సూర్యుడే నా ముఖచిత్రం
బాధల్ని రాశాడు.
కానీ నిరాశను ప్రచారం చేయలేదు.
చీకటి గురించి రాసినా
చివరికి వెలుతురే మిగిల్చాడు.
అందుకే అలిశెట్టి ప్రభాకర్ ఈ రోజుకీ ప్రాసంగికుడు.

### మరణం కాదు మార్గదర్శనం

1993 జనవరి 12న
శరీరం ఆగిపోయింది.
కానీ కవిత్వం ఆగలేదు.
అలిశెట్టి ప్రభాకర్
ఒక వ్యక్తి కాదౌ ఒక దృక్పథం.
బాధను నిర్లక్ష్యం చేయవద్దు.
సమాజాన్ని చూడకుండా రాయకూడదు.
కవిత ప్రజలదే కావాలి.
ఈ మూడు సూత్రాలే
అతడి నిజమైన వారసత్వం.
జనవరి 12న
అలిశెట్టి ప్రభాకర్‌ను స్మరించుకోవడం అంటే
మన కవిత్వాన్ని,
మన సమాజాన్ని,
మన మనసును
మళ్లీ ప్రశ్నించుకోవడమే.

# నూతన సర్పంచ్‌కి సన్మానం

**నేటి సాక్షి తొగుట:** చందాపూర్ గ్రామంలో మహిళా సంఘం సభ్యులు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చందా లావణ్య స్వామి మరియు ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. సర్పంచ్ చంద లావణ్య స్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఎంతో ప్రేమతో నన్ను సన్మానం చేసినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానాని మన చందాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు మన గ్రామము అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు పెద్దలు యువత అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇల్లాలు ఇంటికి వెలుగని ప్రతి కుటుంబంలో మహిళలు ఎంతో కీలకమని అలాగే గ్రామంలో అభివృద్ధి జరగాలంటే నా అక్క చెల్లెలు మహిళామూర్తులందరూ గ్రామ అభివృద్ధిలో సహకారం ఉండాలని అన్నారు. నూతనంగా వివో బిల్డింగ్ కూడా సాంక్షన్ అవ్వడం చాలా సంతోషకరమని. అతి త్వరలో బిల్డింగు కూడా పూర్తి



చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనగామ రేణుకా చందా బుజ్జవ్వ చందనేని బాల్ లక్ష్మీ నరిశెట్టి మల్లవ్వ జనగామ సురేందర్ బెజగమ రమేష్ అక్కారం యాదగిరి సీసీ రజనీ స్వర్ణలత రమ్య లహరి స్రవంతి. మహిళాగ్రూప్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్

**నేటి సాక్షి జగిత్యాల:** రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామంలో ఉద్యాన, వ్యవసాయ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో సోమవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు గడ్డం సంజీవరెడ్డి క్షేత్రంలో 3 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని తెలిపారు. 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్‌కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి,వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్, వ్యసాయ విస్తరణ అధికారి కె. మత్తయ్య,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా కంపెనీ ప్రతినిధులు విజయ్ భరత్, రాజేష్, సిగ్నెట్ డ్రిప్ కంపెనీ సిబ్బంది గణేష్ రైతులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**నేటి సాక్షి వికారాబాద్:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైనపూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు



నేటి సాక్షి జగిత్యాల :రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నిషేధిత చైనా మంజా విక్రయాలను అరికట్టేందుకు పంచాయతీ కార్యదర్శి రాజేష్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కిరాణా దుకాణాలను పరిశీలించి, గాలిపటాల కోసం ఉపయోగించే చైనా మంజా దారాన్ని విక్రయించరాదని దుకాణదారులకు కఠినంగా హెచ్చరించారు. చైనా మంజా అత్యంత ప్రాణాంతకమైనదిగా గుర్తించబడిందని, దీని వినియోగంతో ప్రజలు, పక్షులు, జంతువులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. నిషేధిత చైనా మంజాను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల షాప్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నట్టు గుర్తించినట్లయితే వెంటనే పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. చైనా మంజా రహిత గ్రామంగా ఇటిక్యాలను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# ముంగిట విరిసిన ముగ్గుల పండుగ



**నేటి సాక్షి జగిత్యాల:** సంక్రాంతి పండుగ సందర్భంగా శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గులు వేయడం అంటే నేలను అలంకరించడం తో పాటు మన ఇంటి ఆచారాలను, సాంప్రదాయాలను గౌరవించడమని అన్నారు. ఇంటి ముంగిట వేసిన ముగ్గు ఇంటికి కొత్త కళ తెస్తుంది.మనసుకు ప్రశాంతతను ఇస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు మరియు పిల్లలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇందులో సీనియర్ విభాగంలో మొదటి బహుమతి లక్కడి లాస్య, రెండవ బహుమతి కుంబాల అనిత, జూనియర్ విభాగంలో బోడగం శ్రావ్య, ఎద్దండి సృష్టిక- సహస్రలు బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఎద్దండి నివేదిత రెడ్డి, సుర సప్న 'పాతూరి ప్రణవి, సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి' కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, జిల్లాల రాజిరెడ్డి, జిల్లాలగంగారెడ్డి, కుర్మ రాజేందర్ రెడ్డి, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి, ఎద్దండి రాజు రెడ్డి, లక్కడి రవీందర్ రెడ్డి, జిల్లాల సతీష్ రెడ్డి ,మోటకాడి లింగారెడ్డి, ముత్యం రాజు, శివాజీ రైతు గోనె రెడ్డి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసం



- అనర్‌పల్లి గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రారంభం
- 50 హెల్మెట్లు, యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ
- ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ హాజరు

**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కేరమేరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ గారు, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గారితో కలిసి కేరమేరి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు. ఈ సీసీ కెమెరాల ద్వారా కేరమేరి మండల కేంద్రం మరియు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పర్యవేక్షణ కొనసాగనుంది. అనంతరం అనర్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు 50 ద్విచక్ర వాహనాల హెల్మెట్లు, యువతకు వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, గ్రామాల్లో భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాలను నివారించడంలో, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను నేరరహితంగా మార్చవచ్చని, వ్యాపారస్తులు మరియు గ్రామస్తులు తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా మారాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి అని, ఇది ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని వివరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని, హెల్మెట్ వలన అనేక మంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్పీ సూచించారు. యువత క్రీడల్లో ముందుండాలని, పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేరమేరి ఎస్సై మధుకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈ.డి.కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన స్టార్ కృష్ణ



**నేటి సాక్షి తిరుపతి:** ఆర్టీసీ కడప ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్ ని ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ కడపలోని ఈ.డి.కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ పైడి చంద్రశేఖర్ తిరుపతిలో డిప్యూటీ సిటిఎంగా పనిచేసేటప్పుడు ఎస్సీ ఎస్టీ, బహుజన ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె. అంజప్పా, ఈ.వాసు తదితరులు పాల్గొని ఈ.డి.కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూముల రిసర్వేలో నిర్లక్ష్యం వద్దు



**నేటి సాక్షి చౌడేపల్లి:** భూముల రీసర్వే లో నిర్లక్ష్యం వహించరాదని తహసిల్దార్ పార్వతి. హెచ్చరించారు ,సోమవారం స్థానిక పరిపాలన భవనంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్వోలు సర్వేయర్లతో రిసర్వ్ పై సమీక్ష సమావేశం ,నిర్వహించారు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు రీసర్వై అవగాహన కల్పించాలన్నారు. రికార్డు పరంగా సర్వే చేయించాలన్నారు ,ప్రభుత్వ నిర్దేశిత సమయంలోపు రీసర్వ్ చేసి రికార్డులను ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు ,అనంతరం పంచాయతీల వారీగా రిసర్వై చర్చించారు ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**నేటి సాక్షి తిరుపతి:** అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది పోలీసుల వివరాల మేరకు బలిజపల్లి గ్రామానికి



చెందిన మునేశ్వరి 50 ఇంట్లో ఒంటరిగా నివసిస్తుంది తిరుపతిలో ఓ హోటల్ లో వంటి పని చేసుకుంటూ గురువారం సాయంత్రం ఇంటికి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారున్నారు తర్వాత సోమవారం ఇంటి నుండి దుర్వాసన రావడంతో గ్రామస్తులు ఆమె కుమారుడు కుప్పయ్య సమాచారం అందించార కుప్పయ్య తల్లి మృతి పై పోలీసులకు సమాచారం అందజేశారు రామచంద్రపురం ఎస్ఐ భక్తవత్సలం సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటిలోకి వెళ్లి పరిశీలించగా మృతదేహం కుళ్ళిపోయినట్ల గుర్తించారు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలు ఆరా తీస్తున్నారు శవపరిక్షనిమిత్తం మృతదేహాన్ని ఎస్ వి మెడికల్ కళాశాల తరలించారు

# ఘనంగా వివేకానంద జయంతి



**నేటి సాక్షి తిరుపతి:** వివేకానంద జయంతి సందర్భంగా తిరుపతిలోని వివేకానంద సర్కిల్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు ఓటేరు గ్రామస్థులు ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు ఎం సూర్య కిరణ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు స్వామి వివేకానంద యొక్క జీవితము భారత దేశ యువతకు ఇచ్చిన సందేశాలను స్ఫూర్తి దాయకం మని భారతదేశ భవితవ్యం కేవలం యువత మీద ఆధారపడి ఉందని సూర్యకిరణ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓటేరు గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షులు మోహన్ సిద్ధారెడ్డి విశ్వనాథ్ చంద్ర రెడ్డి కుమార్,మణికంఠ మరియు స్థానిక స్థానికులు పాల్గొని వచ్చిన వారికి పళ్ళు మిఠాయిలు పంచిపెట్టారు.

# కట్కాపూర్‌లో ముగ్గుల పోటీ



**నేటి సాక్షి జగిత్యాల:** కట్కాపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలోసర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 50 మంది ముగ్గులు వేయగా మొదటి బహుమతి సల్లూరి కవిత రెండవ బహుమతి ఇట్నేని భాగ్యలక్ష్మి విజేతగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిగా చీరెలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ ఎంపీవో సుమ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కుర్ర గణేష్, కార్యదర్శి రాజశ్రీ, వార్డు మెంబర్లు రంజిత్, రాజు, పద్మ, గౌతమి, విక్నేని లక్ష్మి రాజులు, శ్రావణ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధి పనులు షురూ



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ గ్రామ ఫిషరీస్ కాలనీలోని హనుమాన్ ఆలయ అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకుడు కాల్వమల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన 44వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కాలనీవాసుల కోరిక మేరకు పనులను చేపట్టినట్లు మల్లేశం తెలిపారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకొని, పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, వేణు, అనిల్, కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి



**నేటి సాక్షి జగిత్యాల :** రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ బిజెపి అధ్యక్షుడు సద్ది మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యువత స్వామివివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజనాల మధు కుమార్,తొగిటి లక్ష్మీనారాయణ,కొల్ల కృష్ణారెడ్డి, పాలడుగు రామన్న,దేశవేణి శ్రీనివాస్, పరమేష్,రాజేందర్,లింగారెడ్డి,మనోజ్ పాల్గొన్నారు.

## కోరుట్ల ఉమెట్‌పల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలోని కోరుట్లఉమెట్ పల్లి జాతీయ రహదారిపై జీఎస్ గార్డెన్ సమీపంలో సోమవారం ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మెట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోరుట్ల వైపు వెళ్తుండగా, అదే మార్గంలో ప్రయాణిస్తున్న టీ 16 ఖీఎ 8716 నంబర్ గల కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఢీకొట్టడంతో కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు.కారులో ప్రయాణిస్తున్న వారందరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

## భర్త చేసిన అప్పులకు భార్య బలి

### అప్పుల భారంతో ఉపాధ్యాయురాలి ఆత్మహత్య



**నేటి సాక్షి, కోరుట్లలి (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో జరిగిన హృదయవిదారక ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. వరంగల్ జిల్లాలోని రాయపర్తిలో జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వంగ రమ్య సుధ (34) సోమవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా రాయపర్తి నుంచి రెండు రోజుల క్రితం కోరుట్లలోని తన ఇంటికి వచ్చిన రమ్య సుధపై ఆమె భర్త వంగ శ్రీధర్ తీవ్ర ఆర్థిక ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. శ్రీధర్ కోరుట్లలో శబరి మ్యాచింగ్ సెంటర్ నడుపుతూ వ్యాపారంలో నష్టాలు ఎదుర్కొన్నాడు. దీంతో ఆయన రమ్య సుధ పేరుపై అప్పులు చేసి, వాటిని ఆమెనే తీర్చమని ఒత్తిడి చేస్తూ వచ్చినట్లు సమాచారం. ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడంతో ఇద్దరి మధ్య తీవ్ర గొడవలు జరిగాయి. ఆర్థిక ఇబ్బందులు, భర్త వేధింపులతో తీవ్ర మనస్థాపానికి గురైన రమ్య సుధ తన ఇద్దరు కుమారులను బయట ఆడుకోవడానికి పంపిన తర్వాత ఇంట్లో ఒంటరిగా ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు. రమ్య సుధ తల్లిదండ్రులు భర్త శ్రీధర్‌పై అప్పుల బాధ, వేధింపులతో కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భర్త శ్రీధర్‌ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# టీపీయుఎస్ అధ్యక్షునిగా రాజశేఖర్



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెల్ల బాపు) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించినటువంటి ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షునిగా జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడు వోడ్నాల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల విద్యారంగ సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్,రాష్ట్ర బాధ్యులు ఆయిల్నేని నరేందర్ రావు, గడ్డం మైపాల్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ మండల స్థాయి కార్యకర్త నుండి మండల అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ హోదాల్లో బాధ్యతగా వ్యవహరిస్తూ ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ సంఘ భావజాలాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణం.



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.

**నేటి సాక్షి వికారాబాద్:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలనిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి

రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 4 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గంలలో పనులు మొదలు అయ్యాయని,మిగతా రెండు అగ్రిమెంట్ దశ లో ఉన్నాయని, పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థా నిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే ప్రాధాన్యతనిచ్చారు

- ప్రజాభిప్రాయ సేకరణకు విశేష స్పందన
- రోడ్డు వెడల్పు చేపట్టాల్సిందేనంటూ సామాన్యుల డిమాండ్



**నేటి సాక్షి మంచిర్యాల:** చెన్నూరు ప్రెస్ క్లబ్ మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ చెన్నూరు ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన రోడ్డు వెడల్పుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి రావిచెట్టు ప్రాంగణం వరకు రోడ్డు వెడల్పు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలతో పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ చెన్నూర్ నాయకుడు సిద్ధి రమేష్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ప్రజా సౌకర్యార్థం 80ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేయాల్సి ఉండగా, వ్యాపారుల ఒత్తిడి మేరకు ఇటీవలే 66ఫీట్లకు రోడ్డు వెడల్పును స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికారులు కుదించారని, దానిని కూడా వ్యాపారులు వ్యతిరేకిస్తూ 40ఫీట్లకు రోడ్డును కుదించాలని కోరడం సమంజసం కాదని ఆయన అన్నారు. పలువురు బడా వ్యాపారులు ట్రాఫిక్ సమస్యలతో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా రోడ్డుపైనే ఇష్టానుసారంగా లోడింగ్, అన్లోడింగ్ నిర్వహిస్తున్నారని, వారి గోడౌన్లకు కూడా వ్యాపార సముదాయాల్లోనే నిర్వహిస్తూ కనీసం ఓ వాహనాన్ని నిలుపుకునే స్థలం కూడా లేకుండా చేస్తున్నారని, బడా వ్యాపారుల భాద్యతా రహితంగా వ్యవరిస్తున్న తీరుతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇరుకైన రోడ్ల కారణంగా ప్రజలు చెన్నూరుపై విసుగు చెందుతున్నారని, తద్వారా చెన్నూరు అభివృద్ధికి నోచుకోలేకపోతుందని, కేవలం ఓ ఇరవై మంది వ్యాపారుల కోసం లక్షలాది మంది సామాన్య ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భావి తరాల భవిష్యత్తు బాగు కోసం అలోచించి రోడ్డు వెడల్పును 66ఫీట్లకు తగ్గకుండా నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఇరుకైన రోడ్డుతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు రోడ్డు వెడల్పు జరగాల్సిందిగా ఆకాంక్షిస్తున్నారని, అవసరం అయితే ప్రజా శ్రేయస్సుకై పట్టణంలోని వాడ వాడలో తిరుగుతూ పట్టణ ప్రజలందరి నుండి రోడ్డు వెడల్పు విషయమై అభిప్రాయాలను సేకరించి మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని సిద్ది రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల ప్రజలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానేర్ డ్యాం నుండి మైలారంకుబోటు సౌకర్యం



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామం కు బోటు బోటు సౌకర్యాన్ని సోమవారం నాడు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గన్నవరం మండల మైలారం గ్రామంలో ఈనెల 16న తేదీ నుండి 18 తేదీ వరకు శ్రీ భ్రమరాంబ సమేత స్వయంభు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి బ్రహ్మోత్సవాల్లో తో పాటు మహా రుద్ర యాగం జరగనుంది ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి అనేకమంది భక్తులు మైలారం వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటారని అయితే కరీంనగర్ మైలారం రోడ్డు మార్గం ద్వారా వెళ్లి వెళ్ళుటకు సుమారు 45 నిమిషాల సమయం పడుతుంది . అదే బోటు ద్వారా ప్రయాణం చేస్తే 20 నిమిషాలు మైలారం చేరుకోవచ్చు అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లోయర్ మానేరు డ్యామ్ లో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు ఈ మహా జాతరకు సందర్భంగా భక్తులకు త్వరగా వెళ్లి వచ్చుటకు అవకాశం కల్పించాలని టూరిజ టూరిజం శాఖను విజ్ఞప్తి చేయగా వారు బోటు నడుపుటకు అనుమతులు ఇచ్చారు

# లక్ష్యాన్ని చేరే వరకు ఆగకూ



- ఘనంగా ధన్వాడలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు.....
- శిరిడి సాయి యువజన సంఘం నాయకులు నరసింహులు....

**నేటి సాక్షి, నారాయణపేట(ఇమామ్ సాబ్):** స్వామి వివేకానంద భారత యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ధన్వాడ మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం హిందూ వాహిని ధన్వాడ శాఖ ఆధ్వర్యంలో, శిరిడి సాయి వినాయక సాయి యువజన సంఘాలు, వివేకానంద యువజన సంఘాల నాయకులు, యువకులు, బీజేవైఎం, ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తల సమన్వయంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా శిరిడి సాయి యువజన సంఘం నాయకుడు నరసింహులు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతను జాగృతం చేసిన మహానుభావుడని, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పిన యోగివర్యుడని వివరించారు. అనంతరం బీజేపీ నాయకులు గోవర్ధన్ గౌడ్, ఉదయభాను మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకు శక్తి, సేవ, స్వాభిమాన బోధనగా నిలిచిందని, ఆయన ఆలోచనలు దేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకు ఉమేష్ కుమార్, మకాం సురేందర్,మోనాచారి, రఘు యాదవ్, మనిగిరి శీను, వెంకట రాములు, బాలరాజ్, కథలప్ప, కాశయ్య, నారాయణ, సంద రవి, చక్రి,విష్ణు, కురుమూర్తి, చరణ్, శివ, కళ్యాణ్ తదితర నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కమిటీ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు ఎమ్మెల్సీ నివాసంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఆదివాసీ కమిటీ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న అన్ని ఆదివాసితెగల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానని, మరియు గిరిజన ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్, రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామ్ నాయక్, ఎఫ్ఏఓ బాలాజీ నాయక్, ఎంఈఓ లు మంగ్య నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకన్న నాయక్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న వెంకన్న, వెటర్నరి కృష్ణ నాయక్, శంకర్ నాయక్, హరి నాయక్, సక్రు నాయక్, నెహ్రూ నాయక్, శ్రీనివాసరావు, బాబ్లు నాయక్,సీతారాం నాయక్, సేవియా నాయక్, బద్దు నాయక్,శ్రీనివాస్ నాయక్,పంతులు నాయక్, కృష్ణ నాయక్, స్కైలాబ్ నాయక్, భగవాన్ నాయక్, సైదులు నాయక్, రత్న కుమార్, లస్కర్ కాంగ్రెస్ నాయకులు జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకి ఘనంగా సన్మానం



**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడు మండల నూతన ఎస్సై-పి.తిరుపాలుకు వేంపెంట గ్రామసర్పంచ్- వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి శాలువాలు కప్పి, తీపి గుర్తులుగా స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026లో, మన మండల ఎస్సై-పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని, అన్ని పండుగలు కూడా సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆనందంగా జరుపుకోవాలని, అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పల్లెకు సీఎం నారా

- కుటుంబ సమేతంగా రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్న సీఎం
- నేటి నుంచి నాలుగు రోజుల పాటు స్వగ్రామంలో సీఎం
- రేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న సీఎం



**నేటి సాక్షి తిరుపతి:** సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వగ్రామం నారావారిపల్లెకు చేరుకున్నారు ఏటా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు...ఈ ఏడాది కూడా స్వగ్రామానికి చేరుకున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాలయంలో సమీక్షా సమావేశం అనంతరం సాయంత్రం నారావారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మంగళవారం నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు.

### ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు...శంకుస్థాపనలు

మంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వర స్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఎ-రంగంపేట-భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. నారావారిపల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లిలో నీటి సరఫరాకు సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతో పాటు మరో 4 చెరువులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షలతో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ అడ్వాన్స్డ్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలిక వసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తుకు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.

### నాగాలమ్మకు ప్రత్యేక పూజలు

15వ తేదీన తమ గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు వెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.



# ప్రశాంత్ కుమార్ రెడ్డికి సన్మానం

**నేటి సాక్షి ,నారాయణపేట ఇమామ్ సాబ్):** నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి కి ప్రమాణస్వీకారం చేసిన శుభసందర్భంగా వారికీ మరికల్ మండలంలోని జిన్నారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ మెంబరు నంగి దేవేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంగి బాచిరెడ్డి డి. కృష్ణ రెడ్డి నాగన్న, శ్రీనివాస్ రెడ్డి శరణప్ప చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున శెట్టి నంగి మహేశ్వర్ రెడ్డి. తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా విడుదల

**మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మిర్యాలగూడలో మున్సిపల్ ముసాయిదా వార్డుల వారిగా తుది ఫోటో ఓటర్ ల జాబితాను సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 1 నుండి 48వార్డులకు తుదిముసాయిదా ఫోటో ఓటర్‌లిస్ట్‌ను ప్రజలకు అందుబాటులో మున్సిపల్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరీ, టిపివో అంజయ్య, ఆర్.ఐలు సాంబయ్య, మనోజ్ కుమార్, ప్రసాద్, వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 40 డివిజన్లలో ఎంఐఎం పోటీ

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టికెట్లు

### ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

### ఎంఐఎంలో భారీగా చేరికలు





**నేటి సాక్షి, కరీంనగర్:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 40డివిజన్లలో కమిటీలు ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, 45 డివిజన్లలో పోటీ చేసి 36డివిజన్లలో విజయఢంకా మోగించి మేయర్, డిప్యూటీ మేయర్లను కైవసం చేసుకుంటుందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నగరంలోని 30వ డివిజన్ నుంచి అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మాజీ వైఎస్సార్ సీపీ నాయకుడు గాలి ప్రశాంత్ బాబు, గాలి రాజు, గాలి వెంకటేష్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది, గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి గులాం అహ్మద్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గులాం అహ్మద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రజల ఆకాంక్షకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా మద్దతు ఉన్నవారికి ఎంఐఎం పార్టీ నుంచి టికెట్లు కేటాయిస్తామన్నారు. ప్రజా సమస్యలను తీర్చే వారికి, సమాజ చేసిన వారికి ఎంఐఎం లో గుర్తింపు ఉంటుందన్నారు ఒకే ఒక్కసారి ఎంఐఎం పార్టీకి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను ఏ విధంగా తీసుకురావాలో ఎంఐఎం పార్టీ నాయకత్వానికి తెలుసన్నారు. అత్యధికంగా కార్పొరేటర్ లను గెలిపించి కార్పొరేషన్ను ఎంఐఎం పార్టీకి అప్పగిస్తే కుల మతాల కతీతంగా, వర్గ విభేదాలకు తావు లేకుండా, అవినీతి, రహితంగా ఆదర్శవంతమైన పాలనను అందిస్తూ, కరీంనగర్ నగరాన్ని దేశంలోనే రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కరీంనగర్ ప్రజల మీద తమకు భరోసా ఉందని, ఎంఐఎం పార్టీకి ఈసారి ప్రజలు ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్లను గెలిపించి ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించిన ఘనత ఎంఐఎం పార్టీ దేనన్నారు. అందుకే ఎంఐఎం పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ లో, ఉమ్మడి జిల్లా మున్సిపల్ లలో ఎక్కువ స్థానాలు గెలువబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఇబ్రహీం, ఆతిన, ఖమరొద్దీన్, ఖాజా, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలీబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, సాజిద్, మజారోద్దీన్, అబ్దుల్లా అసిమ్, తాజుద్దీన్, అసదుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శత వసంతాల సభ

- సీపీఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



**నేటి సాక్షి 12 జనవరి పాములపాడు :** భారతదేశ పేద ప్రజల పోరాటాల సింహ స్వప్నం, శ్రమజీవులకు అండగా ఉన్న సీపీఐ వందేళ్ళ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్షలాది మందితో జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు, బాబా ఫకృదన్,కార్యవర్గ సభ్యులు ఏం. రమేష్ బాబు లు పిలుపునిచ్చారు. సోమవారం పాములపాడు మండల కేంద్రంలో శతాబ్ది ఉత్సవాల జయప్రదం కోరుతూ జిపు జాత మండలనికి చేరుకుంది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా జరగనున్నాయని స్వాతంత్రం సాధించిన తర్వాత ఎన్నో త్యాగాలతో నిర్బంధాలతో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు చేసింన సీపీఐ భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం సామజిక న్యాయం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అంతర్భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ 1932లోనే ప్రారంభమయ్యిందని నందికొట్కూరు నియోజకవర్గం ప్రాంతంలో అనేక పోరాటాలకు నాంది పలికి పేదలకు మౌలిక సదుపాయాలు కావాలని భూ పంపిణీ చేయాలని పోరాటాలు కొనసాగించిందన్నారు.ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్నది. ఈ దేశంలో నేటి ప్రమాదకర పరిస్థితులలో శ్రామికవర్గ ప్రయోజనాలను పరిరక్షించుకునేందుకు ఏరూపంలో ఉన్నా కమ్యూనిస్టులందరూ ఏకం కావలసిన అవసరం ఉన్నది. ఈ లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతున్నదని ముందుతరాల త్యాగాలతో పునీతమైన ఎర్ర జెండా రెండవ శతాబ్దంలోకి అడుగుపెడుతూ సోషలిజం అంతిమ లక్ష్యంగా, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం ముందుకు సాగుతున్నదిఅని ఆ ఎర్ర జెండాను ఆదరించమని, దాని ద్వారా శ్రమజీవుల హక్కుల రక్షణకు హామీ లభించగలదని మరోసారి ప్రకటిస్తున్నదిఅని రైతులు సకల రంగాల శ్రమజీవుల కోసం జరుగు జనవరి 18న ఖమ్మం పట్టణంలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు ప్రదర్శన, బహిరంగ సభలలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, భార్గవ్, సుబ్బారెడ్డి, సోమన్న, తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



- చేవెళ్ల పట్టణ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు
- 17కోట్లతో 100 పడకల ఆసుపత్రికి మంత్రుల శంకుస్థాపన
- చేవెళ్ల మున్సిపాలిటీ మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు
- హాజరైన రాజనర్సింహ, కోమటిరెడ్డి,ఎమ్మెల్యే లు కాలే, మనోహర్ రెడ్డి

**నేటి సాక్షి రంగారెడ్డి :** చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలో పలుఅభివృద్ధి కార్యక్రమ శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 17 కోట్లు, చేవెళ్ల మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 15కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహా, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యతో పాటు తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాలలో చేవెళ్లలో 100కోట్ల అభివృద్ధి పనులు చేపట్టమని తెలిపారు. 35 కోట్ల ఆర్ అండ్ బి నిధుల నుండి మొయినాబాద్, చేవెళ్ల, శంకర్పల్లి మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 10 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. 35కోట్లరూపాయలతో ముడిమ్యాల రోడ్డు పూర్తి చేశామని అన్నారు. హెచ్ ఎం డి ఏ నిధుల నుండి చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతి మండలానికి 10 కోట్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క సీటు కూడా గెలిపించుకోలేదని ఎద్దేవా చేశారు. గత పదిఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి గురించి సాక్షాత్తు కేసిఆర్ కూతురు కవితనే చెపుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో రెండు లక్షల కోట్లు పోయాయని అన్నారు. రెండుసార్లు సీఎం అయిన కెసిఆర్ నన్ను రేవంత్ ను ఖర్చుపెట్టారని, అయినా ప్రజలు రెండు లక్షల మెజార్టీతో గెలిపించారని అన్నారు. గడిచిన రెండున్నర ఏళ్లలో 7 లక్షల కోట్లు అప్పు అయ్యిందని, దీనికి కారణం గత పదేళ్ల పాలనలో ఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులేనని అన్నారు. రాష్ట్రంలో ఉచిత పథకాలకు 50 లక్షల ఇళ్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని అన్నారు. 140 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో డబుల్ రోడ్లకు 11,733 కోట్లు నిధులు ఖర్చుపెట్టామని తెలిపారు. బీజాపూర్ హైవే విస్తరణ పనులు వేగవంతం అయ్యాయని త్వరిత గతిన పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్థానాలను గెలిపించుకోవాలని నాయకులకు, కార్యకర్తలనిద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు. చేవెళ్ల నియోజకవర్గ మండలాలు చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్ నుండి గెలిచిన పలుగ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. చేవెళ్ల మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ మంగళిబాల్ రాజ్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నెంబర్ చింపుల సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి మాజీ ఉపధ్యక్షులు బండారి ఆగి రెడ్డి. షాబాద్ దర్శన్, మంగలి బాలరాజ్, నూనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్ చేవెళ్ళ మాజీ సర్పంచ్ శైలజాగిరెడ్డి, సమత వెంకట్ రెడ్డి, పడాల ప్రభాకర్, సున్నం వసంతం, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

- బీజేపీ మండల అధ్యక్షులు మురళి మోహన్
- ఘనంగా వివేకానంద జయంతి



**నేటి సాక్షి పాములపాడు:** నేటి యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళి మోహన్ తెలిపారు. పాములపాడు మండలంలో బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు మురళీమోహన్ ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ లీడర్ చల్ల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప దాసినికుడని, భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచంలో చాటిన గొప్ప ఆధ్యాత్మిక గురువు అని అందుకే భారతదేశం జనవరి 12న ఆయన పుట్టినరోజును యువజన రోజుగా ప్రకటించారని, ఈరోజు యువకులు ఆయన గురించి తెలిస్తే ఈ మానసిక ఆందోళనలు ఆత్మహత్యలు ఆర్థికమైన బాధలు, మానసికమైన బాధలు ధైర్యంగా ఎదుర్కొని తన కుటుంబాన్ని సమాజాన్ని దేశాన్ని బాగుపరచుకోవచ్చని అందుకే యువకులు వివేకానందుని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు ఎన్నిసార్లు ఓడిపోయిన లక్ష సార్లు ప్రయత్నించమని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని యువకులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి సహాయం

**నేటి సాక్షి పాములపాడు:** వేంపెంట గ్రామంలో మృతిచెందిన టిడిపి పార్టీ కార్యకర్త పట్నం సత్యమయ్య పార్థివ దేహానికి వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ పూలమాలలు వేసి ప్రగాడ సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా తోడుగా ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో (డిసి)వైస్ చైర్మన్ ఆల్ఫ్రెడ్ మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు,మాజీ ఎంపిటిసి శివకుమార్, రాజేష్, ప్రసాద్ రత్నాకర్, కొప్పుల సుధాకర్, సురేష్, పట్నం యోసేపు,కృష్ణపట్నం నాగన్న,బోనపల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేకు జేఏసీ వినతి

- సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తా
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్
- అసెంబ్లీలో లేవనెత్తుతున్న ఎమ్మెల్యే పల్లా



**నేటి సాక్షి,చేర్యాల :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం చేర్యాల పట్టణానికి వచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసి చేర్యాల ప్రాంత అస్తిత్వం,ఉనికి, ఆత్మగౌరవం ఈ ప్రాంత ఔనత్యం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పైనే ఉన్నదని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ వివరించారు. దీనిపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత తాను తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లా స్పందించి అవకాశం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ అసెంబ్లీ సమావేశాల్లో లెవనెత్తుతూ ప్రభుత్వం దృష్టికి తీవ్రంగా తీసుకెళ్తున్నానని, ఎంపీ సహకారంతో రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ లు గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగ రావు, ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, చంద శ్రీకాంత్, నంగి కనకయ్య, సుంకోజు రజిత, గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో బహుమతులు



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని మంగళవారం రోజున పాఠశాల వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలలోమొదటి బహుమతి మిక్సీ గ్రైండర్ కొలకానిని హారికకు రెండవ బహుమతి హార్ట్ బాక్స్ బోండ్ల రమ్యకు మూడవ బహుమతి డబల్ క్యారేజ్ టిఫిన్ బాక్స్ బోయపోతు మానసకు గంగాదేవిపల్లె సర్పంచ్ కొలకాని జలంధర్ ఉపసర్పంచ్ మనిసాయి బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డి అంగన్వాడీ టీచర్ స్వప్నమరియు వివో వూట్కూరి నీరజ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి పురస్కారం



**నేటిసాక్షి, కరీంనగర్:** సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి 'రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' అందుకున్నారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన మండల యాదగిరి గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చెర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝున్సీరామ్ అవార్డును యాదగిరికి అందజేశారు..

TGTEL/25/A1737 | NETI SAKSHI

# మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీలపై పోలీసుల దాడులు




**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో :** జగిత్యాల జిల్లాకేంద్రంలో నడుస్తున్న పలు ట్రావెల్స్, మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీల కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విసిట్ వీసాలను కంపెనీ వీసాలుగా నమ్మబలికి గల్ఫ్ దేశాలకు పంపిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో జరిగిన ఈ దాడుల్లో పాస్‌పోర్టుల స్వాధీనం, అరెస్టులు చోటుచేసుకోవడంతో పట్టణవ్యాప్తంగా కలకలం రేగింది.

### ఫిర్యాదుల నేపథ్యంలో దాడులులి

గత కొంతకాలంగా జగిత్యాల పట్టణంలో ట్రావెల్స్ ఏజెంట్ల మాయమాటలకు బలైపోయామని పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. విసిట్ వీసాలను కంపెనీ వీసాలుగా చూపించి గల్ఫ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పలు షాపులపై తనిఖీలు జరిపి అనుమానిత పత్రాలను పరిశీలించారు.

### 114 పాస్‌పోర్టులను స్వాధీనం

పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న విజేత ట్రావెల్స్ మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీ కార్యాలయంలో పోలీసులు సోదాలు నిర్వహించి యజమాని కాముని గంగాధర్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 114 పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. ఈ పాస్‌పోర్టులు బాధితులవేనని పోలీసులు తెలిపారు. రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. పాస్‌పోర్టుల స్వాధీనం వార్త వెలువడడంతో ఇతర కన్సల్టెన్సీల్లో కూడా ఆందోళన నెలకొంది.

### మాకు గల్ఫ్ ఉద్యోగాలు.. చివరికి నిర్బంధం..

డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాధితుల వివరాలను అధికారులు వెల్లడించారు. గల్ఫ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రూ.1.40 లక్షలుచేసి వసూలు చేసి, విసిట్ వీసాలతో ముంబైలో మూడు రోజులు ఉంచి అక్కడి నుంచి బహ్రెయిన్ పంపించారని బాధితులు వివరించారు. అక్కడ ఒక గదిలో నిర్బంధించి పని పేరుతో ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. చివరకు రెండుఉ మూడు లక్షలు ఖర్చు పెట్టి స్వదేశానికి చేరుకున్నామని బాధితుడు ఆరెల్లి రవీందర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు అయింది.

### లీజ్ వ్యవహారం.. మరొకరిపై కేసు

విజేత మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీని గంగాధర్ నవీన్ అనే వ్యక్తి నుండి లీజు ప్రతిపాదికన నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. చట్టవిరుద్ధంగా కన్సల్టెన్సీని లీజుకు ఇచ్చిన విషయంలో నవీన్‌పై కేసు నమోదు చేయనున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. అలాగే సంబంధిత కన్సల్టెన్సీ లైసెన్స్ రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కోరనున్నట్లు తెలిపారు. "పాస్‌పోర్ట్ వ్యక్తిగత గుర్తింపు పత్రం. ఇతరుల పాస్‌పోర్టులు తమ వద్ద ఉంచుకోవడం చట్టవిరుద్ధం, ఇది శిక్షార్హ నేరం" అని డీఎస్పీ రఘు చందర్ స్పష్టం చేశారు. మోసపూరిత వలసపనులు, తప్పుడు వీసాల వ్యవహారాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇలాంటి మాయమాటలకు ఎవరూ బలవద్దని ప్రజలకు ఆయన సూచించారు.

# అభివృద్ధి పథంలో వ్యవసాయ మార్కెట్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గ్రేన్ మార్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ వైస్ చైర్మన్ మల్లేశం డైరెక్టర్లను సన్మానించిన అసోసియేషన్ సభ్యులు ఈ సందర్బంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎ. రమేష్ కుమార్ గారు చైర్మన్ దృష్టికి కొన్ని సమస్యలు తీస్కొని రాగ వాటిని వెంటనే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ. గడ్డం. ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించే విదంగా తన ప్రయత్నం ఉంటుందని తెలిపారు...అదేవిదంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడలని తూకల్లో ఎలాంటి తేడా రానీయకుండా చూసుకోవాలని చైర్మన్ విన్నవించారు... ఈ కార్యక్రమం డైరెక్టర్‌లు మిర్యానం సురేష్, వట్టం నర్సిములు అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏం పని చేసినవు అని అడుగుతున్నావా



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):** ధర్మపురిలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించడంపై స్పందిస్తూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం జగిత్యాలలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ "లక్ష్మణ్ కుమార్ ఏం పని చేసినవు అని అడుగుతున్నావ్. మేము చేయని పని ఏంటో చెబితే బాగుండేది" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### ధర్మపురిలో సమగ్ర అభివృద్ధి మేం చేసినదే

లక్ష్మణ్ కుమార్ నివసిస్తున్న క్యాంపు కార్యాలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడంతో పాటు, అదనపు పనుల కోసం మరో కోటి రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. క్యాంపు కార్యాలయం ముందున్న జాతీయ రహదారి అభివృద్ధి, కమలాపూర్ రోడ్డు, నేషనల్ హైవే వరకు రోడ్ల నిర్మాణం తమ హయాంలోనే జరిగిందన్నారు. ధర్మపురిని మున్సిపాలిటీగా మార్చడం, దానికి ముందు సుమారు రూ.10 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం, కోర్టు స్థాపన, రూ.30 లక్షలతో షాదీఖానా నిర్మాణం చేసినట్లు గుర్తు చేశారు.

### వైద్య, విద్యా రంగాల్లో చారిత్రక పనులు

రూ.9 కోట్లతో 50 పడకల మాతా శిశు ఆసుపత్రి నిర్మించి ప్రారంభించినప్పటికీ, లక్ష్మణ్ కుమార్ గెలిచిన రెండేళ్లలో వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల నుంచి 50 పడకలకు పెంచడం, డయాలసిస్ సెంటర్, ఆక్సిజన్ ప్లాంట్, రెండు బస్తీ దవాఖానాలు, వెటర్నరీ ఆసుపత్రి ఏర్పాటు చేశామన్నారు. స్వంత ఖర్చుతో రూ.22 లక్షలతో అంబులెన్స్ కూడా అందించామన్నారు.

బీసీ డిగ్రీ కళాశాల, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, ఎస్టీ హాస్టల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణాలు తమ పాలనలోనే జరిగాయని తెలిపారు.

### మౌలిక సదుపాయాల అభివృద్ధి

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ (రూ.4 కోట్లు), పోలీస్ స్టేషన్ కాంపౌండ్ వాల్, బస్ స్టాండ్ ఆధునీకరణకు రూ.2 కోట్లు మంజూరు కాగా అవి కాంగ్రెస్ నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లాయని ఆరోపించారు. చింతామణి చెరువు, తమ్మల్లకుంట సుందరీకరణ, శాశ్వతంగా పందుల సమస్య పరిష్కారం, న్యూ టీటీడీ దేవస్థానం వద్ద 66 గదుల నిర్మాణం చేసినట్లు తెలిపారు.

### రోడ్లు - బ్రిడ్జీలు - సాగునీరు

ధర్మపురి మండలంలో ఇంటర్నల్ రోడ్లు, బైపాస్ రోడ్లు, గోదావరి రోడ్డు, పలు బ్రిడ్జీల నిర్మాణం పూర్తిచేశామని, కోరండ్లపల్లె, నర్సయ్యపల్లె, బుద్దేశ్‌పల్లె రోడ్లు, వివేకానంద రోడ్డు, సర్దార్ పటేల్ జంక్షన్ పనులు తమ హయాంలోనే జరిగాయని చెప్పారు. 13 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి వేలాది ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు.

### ఆలయాల అభివృద్ధికి రూ.100 కోట్లు

ధర్మపురి ఆలయ అభివృద్ధికి మొత్తం రూ.100 కోట్లు మంజూరు చేయించగా, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు రూ.40 కోట్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

ఉగ్ర నరసింహస్వామి ఆలయం, శివాలయం రాజగోపురాలు, రథశాల, కోనేరు అభివృద్ధి వంటి పనులకు భారీ నిధులు కేటాయించామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మిగిలిన నిధులను ఎందుకు క్యాన్సల్ చేసిందని ప్రశ్నించారు.క్యాన్సల్ చేసిన పనుల జాబితా మినీ స్టేడియం, మున్సిపల్ అభివృద్ధి నిధులు, న్యూ సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (రూ.15 కోట్లు), వాణిఖీ నిధులతో రోడ్డు పనులు, ఫైర్ స్టేషన్, అదనపు స్మశానవాటిక వంటి అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు.

- మేము చేయని పని ఏంటో చెబితే బాగుండేది"
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్‌ది ఏమీలేదు తీవ్ర విమర్శ

### సామాజిక సేవలు కూడా చేశాం

సీఎంఆర్ఎఫ్ సహాయం, యువత కోసం ఎమ్మెల్యే రోలింగ్ క్రికెట్ కప్, నావీ కొప్పుల ట్రస్ట్ ద్వారా మెడికల్ క్యాంపులు, ఉచిత కోచింగ్ సెంటర్లు, మహిళల కోసం కోలాటం–ఉగాది ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. వ్యక్తిగతంగా అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశామని చెప్పారు.

### కాంగ్రెస్ నిర్లక్ష్యమే అభివృద్ధి ఆగడానికి కారణం

లక్ష్మణ్ కుమార్ గెలిచి రెండేళ్లు పూర్తైనా, బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులనే ప్రజలు ఇంకా చూస్తున్నారని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోలేటిలో కబడ్డీ పోటీల ప్రారంభం

### యువత క్రీడలతో పాటు చదువు, ఉద్యోగాల్లోనూ రాణించాలి : అజ్మీర ఆత్మరాం నాయక్



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గోలేటి కైరిగూడ గ్రామంలో అజ్మీర ఆత్మరాం నాయక్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ అజ్మీర ఆత్మరాం నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలు ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గోలేటి భీమన్న స్టేడియంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అజ్మీర ఆత్మరాం నాయక్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గోలేటి కైరిగూడ గ్రామంలో ఎంతో చురుకైన యువత ఉందని, వారు క్రీడల్లోనే కాకుండా చదువులో, ఉద్యోగాల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. యువత ఎల్లప్పుడూ మంచి పనులు చేస్తూ, గ్రామ అభివృద్ధికి తోడ్పడి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా గోలేటిని నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వసంతరావు, కునసోత్ శంకర్, నిర్వాహకులు చి. సంతోష్, అజ్మీర సాయి, అజ్మీర సాయి ప్రదీప్, జరుకుల శివాజీ, జరుపుల గణేష్, ఇస్లావత్ గణపతి, రమేష్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు సంతోషంగా జరుపుకోండి



**నేటి సాక్షి తిరుపతి వెదురుకుప్పం:** సంక్రాంతి పండుగను మండల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని తప్ప పండగ సమయంలో ఎవరైనా కోడిపందాలు, జూదం, జల్లికట్టు తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రజలు రికార్డులు సక్రమంగా లేని వాహనాలను నడపారాదని వెదురుకుప్పం ఎస్ఐ నవీన్ బాబు సూచించారు. సోమవారం చవటగుంట మర్రిమాను దగ్గర నాకాబంది నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజలకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గవాస్కర్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతికి విశేష స్పందన



**నేటి సాక్షి, చౌడేపల్లి :**మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పేడ దిబ్బల తొలగింపుపై గతంలో నోటుసులు గ్రామస్తులకు జారీ చేయడం జరిగింది. ఈ నోటీసులకు గ్రామ ప్రజల సైతం పంచాయతీ కార్యదర్శి కి అందుబాటులో ఉండి తమ తమ పేడదెబ్బలను, చెత్తను తొలగించుటకు మనస్ఫూర్తిగా స్పందించడం జరిగింది. కొన్ని గ్రామాలలో కొందరు తమకు సొంత జాగాలు లేవని మేము ఇలాంటి పరిస్థితుల్లో చెత్తను ఎక్కడ వేసుకోవాలో తెలియని సందర్భాలలో అధికారులు మాకు ప్రభుత్వ భూములు తేల్చి చూపాలని కోరడం జరిగింది. కొన్ని గ్రామాలలో పేడదెబ్బలు చెత్తలు వేసుకోవడానికి స్థలాలు లేక గృహాల మధ్యలో వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టి తమకు గ్రామకంటం తేల్చి ప్రభుత్వ స్థలాలను చూపించగలరని ప్రభుత్వ అధికారులను గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శివ,సర్పంచ్ ఓబుల్ రెడ్డి మరియు గ్రీన్ అంబాసిడర్ నాగభూషణం,గ్రామస్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

# మంకు రాజయ్య చిరస్మరణీయుడు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో మంకు రాజయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ క్రికెట్ లీగ్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ అవార్డు గ్రహీత దివంగత మంకు రాజయ్య చిరస్మరణీయుడని, ఆయన విద్యారంగానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఉపాధ్యాయులంతా ఐక్యమత్యాంగా ఉండేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించేలా ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లాలోని 13 మండలాల నుంచి ఉపాధ్యాయులను ఆరు జట్లుగా విభజించి లీగ్ పద్ధతిలో మ్యాచ్‌లను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని, జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో మార్మోగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, వివిధ మండలాల విద్యాధికారులు, నిర్వాహకులు శర్మన్ నాయక్, జయకృష్ణా రెడ్డి, నవీన్, రవీందర్, భాస్కర్ రెడ్డి, రవి, తిరుపతి, సంతోష్, మల్లికార్జున్‌తో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మంకు రాజయ్య అభిమానులు పాల్గొన్నారు.